RNI Reg-No. APTEL/2005/15854

# నేటి మనదేశమ్

NETIMANADESAM TELUGU DAILY

తెలుగు దినపత్రిక

Simultaneously published from Visakhapatnam, Vijayawada, Tirupati & Hyderabad

Website : https://netimanadesam.com/

సంపుటి : 21 సంచిక : 34 విశాఖపట్నం సంపాదకులు : కె.ఎస్.రంగశాయి గురువారం 12-03-2026 పేజీలు :8 వెల : రూ.1-00

## యువరాజుకి ఏమీ తెలీదు

### ప్రధాని మోదీ



**తిరువనంతపురం, మార్చి 11 (నేటి మనదేశమ్) :** ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతోపాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు సంధించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశ యువతపై ఆయనకు అవగాహన లేదంటూ రాహుల్ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ యువరాజుకి ఏమీ తెలీ దంటూ ఆయనపై పరోక్ష విమర్శలు చేశారు. దేశ అభివృద్ధిని కాంగ్రెస్ యువరాజు చూడలేక పోతున్నారంటూ రాహుల్ తీరుపై మండి పడ్డారు. బుధవారం కేరళలోని ఎర్నాకులంలో ప్రధాని మోదీ పర్యటిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. యుద్ధం పేరుతో తనను కాంగ్రెస్ పార్టీ దూషిస్తోందని తెలిపారు. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంపై కాంగ్రెస్, వామపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తు న్నాయని పేర్కొన్నారు. గల్ఫ్‌లో భారతీ యులు చిక్కుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందన్నారు. ఆయా దేశా తరువాయి 2లో..

## స్పీకర్‌పై అవిశ్వాసం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



**ఢిల్లీ, మార్చి 11 :** పార్లమెంట్ స్పీకర్ ఓం బిర్లాపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. దాదాపు 40 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఒక స్పీకర్ పై ఇలాంటి తీర్మానం రావడం దురదృష్టకరమని, ఇది పార్లమెంటరీ సంప్రదాయాలను కించ పరచడమే అని ఆయన పేర్కొన్నారు. స్పీకర్ స్థానాన్ని రాజకీయ కోణంలో చూడటం తగదని అమిత్ షా స్పష్టం చేశారు. హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. 'స్పీకర్ పదవికి రాజ కీయాలతో సంబంధం లేదు. సభలో ఆయన అందరివాడు, అన్ని పార్టీల ఏకాభి ప్రాయంతోనే స్పీకర్ ఎంపిక జరిగింది. అటువంటి వ్యక్తి నిబద్ధతను, నిష్పక్షపాత వైఖరిని ప్రశ్నించాల్సిన అవసరం లేదు' అని ఆయన వ్యాఖ్యా నించారు. సభా నిబంధనలను కాంగ్రెస్ పార్టీ పదే పదే ఉల్లంఘిస్తోందని అమిత్ షా ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన గత చరిత్రను గుర్తు చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ప్రస్తుతం సభలో అమలవుతోన్న నిబం ధనలు నెహ్రూ కాలంలో రూపొంద బడ్డాయి, వాటిని గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉంది. సభా మర్యా దలను కాపాడ టంతో ప్రతి పక్షాలు విఫలమవు తున్నాయి, నిబంధనలను పాటించకుండా స్పీకర్ పై తప్పుడు ఆరోపణలు చేయడం సరి కాదు' అని అన్నారు.

## జగన్ పాలన 'రాక్షస యుగం'..

### వాసిరెడ్డి పద్మ తీవ్ర విమర్శలు



**అమరావతి, మార్చి 11 (నేటి మనదేశమ్) :** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మాజీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ తీవ్ర విమర్శలు గుప్పించారు. అబద్ధాలు చెప్పేందుకు జగన్ రెడ్డి మీడియా - మిగతా 2లో..

## 'పది' పరీక్షలు.. విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

### మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి, మార్చి 11 (నేటి మనదేశమ్) :** పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఆయన మాట్లాడారు. పదో తరగతి పరీక్షలకు సిద్ధమైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవడానికి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయొచ్చన్నారు. ఈ నెల 16 నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు ప్రభుత్వం ఈ అవకాశం ఇచ్చిందని చెప్పారు. "పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంటుంది. రాష్ట్రవ్యాప్తంగా 6.42 లక్షల మంది పదో తరగతి విద్యార్థులు 3,415 కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారు. వారు ఆర్టీసీ బస్సు ఎక్కి హాల్‌టికెట్ చూపితే సరిపోతుంది. ఇప్పటికే ఆర్టీసీ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చాం. విద్యార్థులు ఇబ్బంది లేకుండా పరీక్ష కేంద్రాలకు ముందుగానే చేరుకునేలా బస్సులు అందుబాటులో ఉంచాలని, వారు చేయి ఎత్తినచోట కచ్చితంగా నిలిపి ఎక్కించుకోవాలని స్పష్టం చేశాం" అని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు.

## సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

- క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే సమస్యల ఆకళింపు
- 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు
- ఉగాదికి 2.50 లక్షల లబ్దిదారులకు సామూహిక గృహప్రవేశాలు
- రానున్న కాలంలో విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గించేలా చర్యలు
- సౌర వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచాలి
- కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



**అమరావతి, మార్చి 11 (నేటి మనదేశమ్) :** సంక్షేమం, అభివృద్ధిపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రభుత్వ పథకాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. తరచూ క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు తెలుసుకోవాలన్నారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. కలెక్టర్లకు వివిధ అంశాలపై లక్ష్యాలను సీఎం నిర్దేశించారు. అధికారులు- ప్రజాప్రతినిధుల కార్యక్రమాలపై సీఎం కార్యాచరణ ప్రకటించారు. గడిచిన 20 నెలల్లో కీలకమైన పాలనా మార్పులు తీసుకొచ్చాం. ప్రభుత్వం తీసుకొచ్చే విధానాలు దీర్ఘకాలంలో ప్రభావం చూపిస్తాయి. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు తీసుకొచ్చాం. నిర్దేశిత లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రభావవంతంగా అమలు చేయాలి. సూపర్ సిక్స్ సహా వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలి. ఎక్కడా చిన్న పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా అమలు చేయాలన్నారు. ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్దిదారులకు సామూహిక గృహప్రవేశాలు చేయిస్తాం. గత పాలనలో ట్రూ అప్ పేరిట విద్యుత్ ఛార్జీల భారం వేస్తే.. మేం ట్రూడౌన్ చేశాం. రాబోయే రోజుల్లో విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గిస్తాం అని తెలిపారు. మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ల కాన్ఫరెన్స్ పెట్టి ప్రభుత్వ విధానాలపై క్లారిటీ ఇస్తున్నామని తెలిపారు. వెల్ఫేర్, డెవలప్‌మెంట్, గుడ్ గవర్నెన్స్ బ్యాలెన్సింగ్ చాలా అవసరమని చెప్పారు. వర్చువల్, ఫిజికల్ వర్కింగ్ ఈరోజు రియాలిటీగా మారుతోందని సీఎం అన్నారు. 'పర్వాలేదు' అనే ఉదాసీనత కూడా చేయాల్సిన పనులపై ప్రభావం చూపుతాయని తెలిపారు. గతంలో విజన్ 2020 పెట్టినప్పుడు చాలామంది విమర్శించారని.. ఇప్పుడు అది ఫలితాన్ని ఇవ్వడంతో 2047వైపు అందరూ చూస్తున్నారని సీఎం అన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో నిర్దిష్టమైన టార్గెట్‌లను ఫిక్స్ చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈసారి 15 పాయింట్లను ఈ ఏడాది లక్ష్యాల కింద ఇస్తున్నట్లు చెప్పారు. 20 నెలల్లో సూపర్ తరువాయి 2లో..

## 2028 డిసెంబర్ వరకు జల్‌జీవన్ మిషన్ పొడిగింపు

### - కేంద్ర మంత్రివర్గం ఆమోదం



**న్యూఢిల్లీ, మార్చి 11 :** జల్‌జీవన్ మిషన్ (జెజెఎం)ను 2028 డిసెంబర్ వరకు పొడిగిస్తూ కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.8.8 లక్షల కోట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇక జల్‌జీవన్ మిషన్ పొడిగింపు కోసం మరో రూ.8.69 లక్షల కోట్లను కేటాయించింది. ముధురై ఎయిర్‌పోర్టును అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటించింది. పశ్చిమబెంగాల్ - జార్ఖండ్ మధ్య రూ.4,474 కోట్లతో 192 కిలోమీటర్ల మేర మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.3,839.42 కోట్లతో మధ్యప్రదేశ్‌లోని ఢిల్లీ-ముంబయి ఎక్స్‌ప్రెస్ వే బద్నావర్- థాండియా-తిమర్వానీ మధ్య ఐదు లైన్ల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.3,631 కోట్లతో జెవార్ విమానాశ్రయం - ఫరీదాబాద్ సెక్షన్‌ను కలిపే ఆరు లైన్ల ఎలివేటెడ్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

## ఏపీ ప్రజల ఆకాంక్షే 'మనమిత్ర'కు ప్రేరణ : నారా లోకేశ్



**ఢిల్లీ, మార్చి 11 :** యువగళం పాదయాత్ర సమయంలో రాష్ట్ర ప్రజలు వ్యక్తం చేసిన ఆకాంక్షే 'మనమిత్ర' వాట్సప్ సేవలకు ప్రేరణ అని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఢిల్లీలో మెటా ఆధ్వర్యంలో నిర్వహించిన వాట్సప్ సిటిజన్ ఎంగేజ్మెంట్ అండ్ ఇన్నోవేషన్ ఫోరమ్ సమావేశంలో లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పౌరసమాజానికి మేలు కలిగే విధంగా మనమిత్ర సేవలు ఉండాలన్న మాటలు.. తరువాయి 2లో..

## రాష్ట్రానికి రాబడులు తగ్గాయి.. కాగ్ నివేదిక కూడా అదే : వైఎస్.జగన్



**తాడేపల్లి (అమరావతి), మార్చి 11 (నేటి మనదేశమ్) :** చంద్రబాబు హయాంలో రాష్ట్రానికి రాబడులు తగ్గాయని వైఎస్.జగన్ అన్నారు. బుధవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్ జగన్ మాట్లాడుతూ .... రాష్ట్ర ఆదాయం తగ్గింది.. అప్పులు పెరిగాయి... తాను చెప్పిన విషయాలనే కాగ్ రిపోర్టు చెప్పింది అని అన్నారు. 2023-2024లో ప్రభుత్వం చేసిన ఖర్చు రూ.2,36,486 కోట్లు అని తెలిపారు. 2023-2024లో రాబడులు రూ.1,70,767 కోట్లు, చంద్రబాబు వచ్చాక తొలి ఏడాది ఖర్చు రూ.2,49,906 కోట్లు అని, రాబడులు రూ.1,68,024 కోట్లు మాత్రమే నన్నారు. చంద్రబాబు హయాంలో రెవిన్యూ లోటు రూ.60,285కోట్లు అని అన్నారు. రాష్ట్ర ఆదాయం తగ్గింది, ఖర్చులు పెరిగాయని విమర్శించారు. సిఎం చంద్రబాబు వచ్చాక రెవిన్యూ లోటు 56 శాతం పెరిగిందన్నారు. రాబడులు తగ్గాయని, ద్రవ్య లోటు 30 శాతం పెరిగిందని తెలిపారు. కోవిడ్ ఉన్నా.. ఆదాయాలు తగ్గినా తాము హామీలు నెరవేర్చామని కానీ చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత సీన్ మారిం తరువాయి 2లో..

## వెలుగుమట్ల అంశం.. దీక్ష విరమించిన కవిత




**హైదరాబాద్, మార్చి 11 (నేటి మనదేశవమ్) :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో దీక్ష విరమించారు. కవితతో పాటు విశారదన్ మహారాజ్ దీక్ష విరమించారు. జాతీయ బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య నిమ్మరసం ఇచ్చి వారితో దీక్ష విరమింపజేశారు. వెలుగుమట్ల బాధితులకు మద్దతుగా కవిత ఖమ్మంలో సోమవారం రాత్రి నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. దీంతో పోలీసులు ఆమెను అడ్డుకుని హైదరాబాద్‌కు తరలించారు. హైదరాబాద్‌లోనూ దీక్ష కొనసాగించారు.

మొదటిపేజీ తరువాయి...

## సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి



ఏ సంక్షేమ కార్యక్రమం ఎప్పుడు చేస్తామో ముందే చెబుతామని.. దానికి తగ్గ ప్రణాళికలు వేసుకోవాలని సూచించారు. ఈ నెలలో 13వ 'అన్నదాత సుఖీభవ' కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు తెలిపారు సీఎం. కేంద్రం ఇచ్చే నిధులతో పాటు రాష్ట్రం కూడా రైతుల ఖాతాల్లో మిగతా సొమ్మును జమ చేస్తుందన్నారు. రైతు సంఘాలు, సాగునీటి సంఘాలు, ప్రాథమిక సహకార సంఘాలు ఇలా వేర్వేరు ప్రతినిధులతో కలిసి 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని సమర్థంగా తీసుకెళ్లామని సీఎం తెలిపారు. ఖరీఫ్‌కు ఇప్పటి నుంచే ప్రిపరేటరీ వర్క్ చేయాలని సీఎం సూచించారు. మే 15న నీటిని విడుదల చేస్తున్నామని, ఈ సీజన్లో ముందుగానే నీరు ఇస్తామన్నారు. ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్ధిదారులకు సామూహిక గృహ ప్రవేశాలు చేయిస్తామని చెప్పారు. దివ్యాంగులకు 'ఇంద్రధనస్సు' పేరుతో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. చరిత్రలోనే తొలిసారి విద్యుత్ రంగంలో ట్రూ డౌన్ చార్జీలను ప్రవేశపెట్టామని.. వినియోగదారులకు బెనిఫిట్ వచ్చేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. విద్యుత్ చార్జీలను 39 పైసలు తగ్గిస్తున్నామని.. తద్వారా వినియోగదారులపై భారం భారీగా తగ్గనుందన్నారు. 6 లక్షల సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేయాలనేది టార్గెట్‌గా పెట్టుకున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేయాలని నిర్ణయించామని సీఎం అన్నారు. అయితే ఏడాదిలోనే లక్షా 15వేల మందిని తయారు చేశామన్నారు. ఈ ఏడాది 5 లక్షల మందిని తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఎస్టోనియా, ఇజ్రాయిల్, సింగపూర్‌లు ఎంట్రపెన్యూర్‌లను తీసుకువచ్చారని.. ఏపీలో కూడా ప్రతీ వెయ్యి మందికి ఒక స్టార్టప్ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పినట్టు అగ్రిటెక్ కోసం ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌ను డీమ్డ్ యూనివర్సిటీగా తేవాలనే ఆలోచన ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పాదన ఓ సంపాదనా మార్గంగా మారాలని సీఎం చంద్రబాబు అన్నారు. వన్ ఫ్యామిలీ, వన్ ఎంటప్రెన్యూర్ కింద 1.12 లక్షల మంది మహిళా మైక్రో ఎంటప్రెన్యూర్‌లు తయారయ్యారని తెలిపారు. మే 15 నుంచే సాగుకు సిద్ధం అవుదామని.. ఏఐ అగ్రానమిస్ట్ సేవలు కూడా అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

ప్రతీ వ్యవసాయదారుడికి ఏఐ అగ్రానమిస్ట్ సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. సమర్ధ నీటి నిర్వహణ చాలా కీలకమైన అంశమని.. నీటి భద్రత కోసం చేపట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.82 మీటర్ల మేర భూగర్భజలాలు గడిచిన రెండు నెలల్లో పెరిగాయన్నారు. మార్చి 1 నాటికి 8.10 మీటర్లలో భూగర్భ జలాలు ఉన్నాయని వెల్లడించారు. 90 రోజుల పాటు ఏప్రిల్ 1 నుంచి జూన్ నెలాఖరు వరకూ నీటి సంరక్షణా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. నో సబ్ మెన్స్ విధానంలో కాలువల పూడికలు, చెరువుల లింకేజి లాంటి కార్యాచరణ చేపట్టాలన్నారు.

## యువరాజుకి ఏమీ తెలీదు

ల్లోని భారతీయులను కాపాడేందుకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇక ఈ పర్యటనలో పలు ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు చేశారు. అలాగే వివిధ పథకాలను ఆయన ప్రారంభించారు. ఈ పర్యటన అనంతరం తమిళనాడులో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలకు ఆయన శంకుస్థాపన చేయనుండడంతో పాటు వివిధ పథకాలను ప్రారంభించనున్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. మరికొద్ది రోజుల్లో తమిళనాడు, కేరళలతోపాటు అసోం, మేఘాలయా, పుదుచ్చేరి అసెంబ్లీలకు మార్చి నుంచి మే మాసాల మధ్య ఎన్నికల నగారా మోగనుంది. దీంతో ఆయా రాష్ట్రాల్లో అధికారం అందుకోవాలని బీజేపీ, కాంగ్రెస్‌తో పాటు వామపక్ష పార్టీలైన కమ్యూనిస్టు పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ఆ క్రమంలో ప్రధాని మోదీ బుధవారం కేరళ, తమిళనాడు పర్యటిస్తున్నారు. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు.

## ఏపీ ప్రజల ఆకాంక్షే 'మనమిత్ర'కు ప్రేరణ : నారా లోకేశ్

అధికార యంత్రాంగం ఆలోచన విధానాన్ని మార్చేశాయని తెలిపారు. "ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేకంగా నిలబెట్టే విషయం ఏంటంటే.. మాకు 'రియల్-టైమ్ గవర్నెన్స్' వ్యవస్థ ఉంది. సాంకేతికత అనేది కేవలం ఒక సాధనం మాత్రమే. కానీ నిజమైన మార్పు సాంస్కృతికంగా జర గాలి. దీనికి రాజకీయ సంకల్పం చాలా ముఖ్యం. వాట్సప్ సేవల ద్వారా హాల్ టిక్కెట్లు తీసుకోవడం మొదలు విద్యుత్, ఇతర బిల్లులు చెల్లించడం గొప్ప మార్పు. ఫీడ్‌బ్యాక్ సేకరించే యంత్రాంగాన్ని ఏర్పాటు చేశాం" అని చెప్పారు.

## జగన్ పాలన 'రాక్షస యుగం'..

సమావేశం నిర్వహిస్తున్నారని ఆరోపించారు. 'జగన్ రెడ్డి పాలన స్వర్ణయుగం కాదు.. రాక్షస యుగం' అంటూ ఆమె వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హయాంలో కాగ్ ఇచ్చిన నివేదికను కూడా జగన్ రెడ్డి చదివి వినిపించాలని డిమాండ్ చేశారు.అప్పులపై లేఖలు రాయడం కాదని.. రైతు సమస్యల పరిష్కారం కోసం కేంద్రానికి లేఖలు రాయాలని పద్మ సూచించారు. మహిళలపై వైసీపీ నేతలు వేధింపులు చేసినప్పుడు చర్యలు తీసుకోని జగన్‌కు.. నేడు మహిళల రక్షణ గురించి మాట్లాడే అర్హత లేదని విమర్శించారు. కల్తీ నెయ్యి, పరకామణి చోరీ కేసులో కూడా జగన్ ప్రమేయం ఉందని వాసిరెడ్డి పద్మ అనుమానం వ్యక్తం చేశారు.

## రాష్ట్రానికి రాబడులు తగ్గాయి..

దని ఎద్దేవా చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పులు అమాంతం పెంచారని ధ్వజమెత్తారు. నెట్ బారో సీలింగ్ పరిధి దాటిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత వరకు అప్పు తీసుకోవచ్చో కేంద్ర ప్రభుత్వం విధించే ఆ పరిమితి నెట్ బారో సీలింగ్ పరిధి దాటిందని చెప్పారు. చంద్రబాబు అండ్ కో దోచిపెట్టడమే సరిపోతుందని ఎద్దేవా చేశారు. మట్టిని, ఇసుక, భూములు, లిక్కర్ దేన్నీ వదలడం లేదు అని ఆరోపించారు. అన్నింట్లో దోపిడీయేనన్నారు. ప్రభుత్వానికి ఆదాయానికి ఎలా వస్తుంది, ప్రజలకు సంక్షేమం ఎలా అందుతుంది, వీళ్ల దోపిడికి వైజాగ్‌లో జరిగిన భూదోపిడీయే నిదర్శనం అని అన్నారు. ఓవైపు తమపై తప్పుడు ప్రచారాలు చేస్తారని మండిపడ్డారు. అప్పులు చేస్తారు ... ఆ అప్పులు బయట పడకుండా దాచేసే ప్రయత్నం చేస్తారు అని నిప్పులుచెరిగారు. కాగ్ రిపోర్టులో అప్పులు రూ.81,082.51 కోట్లు, కానీ అసెంబ్లీలో రూ.60,485.40 కోట్లు ఉందన్నారు. సుమారు రూ.20 వేల కోట్లు వ్యత్యాసం ఉంది అని అన్నారు. 16 రోజుల అసెంబ్లీ సమావేశాలతో ప్రజలు ఒరిగింది సున్నా అని విమర్శించారు. 2024-25లోనే పరిమితికి మించి రూ.17,953 కోట్లు అధికంగా అప్పులు తీసుకువచ్చారని... ఇక 2025-26 ఏడాదిలో పరిస్థితి ఇంతకన్నా కూడా ఘోరంగా ఉంది అని చెప్పారు. ఈ రెండేళ్లలో చంద్రబాబు తెచ్చిన మొత్తం అప్పులు రూ.3.2 లక్షల కోట్లు అని అన్నారు. తమ హయాంలో చేసిన అప్పుల్లో 96 శాతం అప్పులు ఈ రెండేళ్లలోనే చేశారు అని తెలిపారు. తమ ఐదేళ్ల కాలంలో చేసిన అప్పులు కేవలం రూ.3.31 లక్షల కోట్లు మాత్రమేనన్నారు. ఎవరు జాగ్రత్తగా ఆర్థిక వ్యవస్థను నిర్వహించారు, ఎవరు ఆర్థిక వ్యవస్థను డ్యామేజ్ చేశారన్నది కళ్లకు కట్టినట్టు కనిపిస్తోందన్నారు. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు రావడంలేదు అని చెప్పారు. విచ్చలవిడిగా జరుగుతున్న అవినీతి, దోపిడీ కారణంగా రాష్ట్రానికి ఆదాయాలు రావడం లేదు అని అన్నారు. వనరులన్నింటినీ కూడా దోచేసి సొంత జేబులు నింపుకుంటున్నారు అని దుమ్మెత్తిపోశారు. ఇసుక, మట్టి, సిలికా, క్వార్ట్జ్, లెటరైట్, గ్రానైట్, లిక్కర్, భూములు, అధిక రేట్లకు పీపీఏలు దేన్నీ వదిలిపెట్టడంలేదు అని చెప్పారు. దోపిడీ జరిగితే, ప్రభుత్వానికి ఆదాయాలు ఎలా వస్తాయి ? సంక్షేమం, అభివఅద్ధి ఎలా నడుస్తుంది ? అని ప్రశ్నించారు. విశాఖపట్నంలో అత్యంత విలువైన భూములను కారుచవకగా కట్టబెడుతూ దోపిడీకి పాల్పడుతున్నారు అని ఆరోపించారు.

## తిరుమలపై అనకొండలను పంపిస్తున్న జగన్

**ఆదిశేషుడి ముందు అనకొండలు ఏమీ చేయలేవు**

**ఆనాడే పరకామణి చోరీ కేసును ఎందుకు తొక్కి పెట్టారు**

**కమీషన్లు తీసుకోలేదని కాణిపాకంలో ప్రమాణం చేస్తారా**

**మాజీ టీటీడీ ఛైర్మన్ భూమనకు భానుప్రకాశ్ సవాల్**



**తిరుపతి, మార్చి11 (నేటి మనదేశమ్) :** తాడేపల్లి ఆదేవాలతో తిరుమలపై అసత్య ప్రచారాలకు పాల్పడతున్నారని, తిరుమలను లక్ష్యంగా చేసుకుని వైకాపా నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని తితిదే పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి విమర్శించారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాడేపల్లిలో ఉన్న జగన్.. ఏడుకొండలపైకి అనకొండలను పంపిస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్ని అనకొండలు వచ్చినా ఆదిశేషుడి ముందు తోక ఆడించలేరని మండిపడ్డారు. 11 నెలల క్రితం జరిగిన ఘటనను నిన్న జరిగినట్లుగా కరుణాకర్ రెడ్డి నానా రాద్ధాంతం చేస్తున్నారన్నారు. పరకామణిలో చోరీకి యత్నించినప్పుడు పెంచలయ్య అనే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని మేం జైలుకు పంపాం. గతంలో రవికుమార్ దొరికితే మీరేం చేశారు? వాటాలు పంచుకుంది మీరు కాదా? విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్ ద్వారా రవికుమార్ విజువల్స్‌ను మాయం చేసింది మీరు కాదా? శ్రీవారి హుండీలో కానుకలు పడకుండా వైకాపా కుట్ర చేస్తోంది' అని భానుప్రకాష్‌రెడ్డి అన్నారు. తిరుమల పరకామణి చోరీ కేసుపై ఆనాడే ఎందుకు చర్యలు తీసుకోలేదని నాటి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిపై బీజేపీ అధికార ప్రతినిధి భానుప్రకాశ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. టీటీడీపై జరుగుతున్న ఆరోపణలు, హుండీ కానుకలపై కుట్రలను ఆయన తీవ్రంగా ఖండించారు. పరకామణిలో 2025 జనవరిలో జరిగిన చోరీ చేసిన కాంట్రాక్ట్ ఉద్యోగిని అప్పుడే అరెస్టు చేసి, కేసులు నమోదు చేసి, బంగారం రికవరీ కూడా చేశారని భాను ప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు. ఆ రోజు సాక్షి పత్రికలోనూ ఈ వార్త ప్రచురితమైందని తెలిపారు. అయితే ఇప్పుడు దాన్ని కొత్తగా జరిగినట్టు పెద్ద అక్షరాల్లో వార్తలు రాయడం వెనుక తిరుమల హుండీకి కానుకలు రాకుండా చేసే కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. 2023, జూన్ 13న భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ బోర్డు ఛైర్మన్‌గా ఉన్నప్పుడు శివశంకర్ అనే విజిలెన్స్ అధికారి.. భక్తుల నుంచి దొంగతనం చేసిన దొంగను ఆలయంలో పట్టుకున్నారని తెలిపారు. ఆ దొంగ నుంచి శివశంకర్ డబ్బులు కొట్టేశారని భాను ప్రకాశ్ రెడ్డి ఆరోపించారు. అతన్ని ప్యారెంట్ డిపార్ట్‌మెంట్‌కు పంపి కరుణాకర్ రెడ్డి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. రవికుమార్ ఇష్యూలో సాక్ష్యాలను తారుమారు చేయడంలో శివశంకర్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. హుండీలో దొంగతనం చేసిన రవికుమార్‌తో చెట్టుకింద పంచాయితీ చేసి భాగాలు పంచుకున్నారని వ్యాఖ్యలు చేశారు. టీటీడీలో అవినీతి జరగలేదని తడిబట్టలతో తాను కాణిపాకంలో ప్రమాణం చేస్తానని.. కమిషన్లు తీసుకోలేదని ప్రమాణం చేస్తావా? అని భూమన కరుణాకర్‌రెడ్డికి సవాల్ విసిరారు. తన పార్టీకి తాను ఏమిటో తెలుసన్నారు. నెయ్యి కొరత ఉందని తిరుమలను టార్గెట్ చేసి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. వారు ప్రింట్ చేసిన భగవద్గీత ముందు మాటలో 'మాట తప్పని.. మడమ తిప్పని' అని రాసుకున్నారని.. కానీ కంటెంట్ లేని లక్షల పుస్తకాలు గోదాముల్లో పడి ఉన్నాయని సెటైర్ విసిరారు. టీటీడీపై చేసే రాజకీయ ఆరోపణలకు టీటీడీ ఈవో సమాధానం చెప్పాల్సిన పని లేదన్నారు. టీటీడీకి ఉన్న క్రెడిబిలిటీని దెబ్బతీయడానికి తాడేపల్లి ప్యాలెస్ అనకొండలను వదులుతోందని ఆరోపించారు. తిరుమలలో ఆదిశేషుడు ఉన్నారని.. వారి ముందు ఈ అనకొండలు ఏమీ చేయలేవని భాను ప్రకాశ్ రెడ్డి వ్యాఖ్యానించారు. గతేడాది జనవరి 11న పరకామణిలో విధులు నిర్వర్తిస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పెంచలయ్య 100 గ్రాముల బంగారు బిస్కెట్‌ను అపహరించేందుకు యత్నించినప్పుడు తితిదే విజిలెన్స్, సెక్యూరిటీ అప్రమత్తంగా వ్యవహరించి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు చెప్పింది. ఈ ఘటనకు సంబంధించిన ఆధారాలను కూడా కోర్టుకు సమర్పించినట్లు తెలిపింది. ఈ ఘటనను వక్రీకరించి పరకామణిలో భారీ స్థాయిలో బంగారం దొంగతనం జరిగినట్లు, రూ.కోట్ల విలువైన బంగారం మాయమైనట్లు ప్రచారం చేయడం పూర్తిగా నిరాధారమని ప్రకటనలో పేర్కొంది.

## వెలగపూడి అగ్నిప్రమాదం.. విచారణకు హోంమంత్రి అనిత ఆదేశం




**అమరావతి, మార్చి 11 (నేటి మనదేశమ్) :** అమరావతిలోని వెలగపూడి అగ్నిప్రమాదం ఘటనపై హోం మంత్రి అనిత విచారణకు ఆదేశించారు. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందా? లేదా కుట్ర కోణం దాగి ఉందా? అనే అంశాలపై విచారణ చేపట్టాలన్నారు. ఘటనాస్థలంలో సమీప పొలం నుంచి మంట వచ్చిందని ఎల్ అండ్ టీ ప్రతినిధులు చెప్పారు. పొలంలో గడ్డి పేర్చి నిప్పుపెట్టిన ఆనవాళ్లను చూపించారు. అమరావతిలో వెలగపూడి సీడ్ యాక్సిస్ రోడ్డు వద్ద భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డు పక్కన మంటలు చెలరేగి ఎల్ అండ్ టీ సంస్థకు చెందిన ప్లాస్టిక్ పైపులు దగ్ధమయ్యాయి. భారీగా మంటలు ఎగసిపడటంతో పరిసరాల్లో దట్టంగా పొగ అలముకొంది. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పేశారు.

## కేంద్ర మాజీమంత్రి కావూరి మృతి

**- అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణం**

**- కావూరి మృతిపై చంద్రబాబు తదితరుల సంతాపం**



**హైదరాబాద్, మార్చి 11 (నేటి మనదేశమ్) :** తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో సుదీర్ఘ కాలం పాటు తనదైన ముద్ర వేసిన సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు (82) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. కావూరి సాంబశివరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అత్యంత ప్రభావవంతమైన నేతల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. ఎంపిగా, కేంద్రమంత్రిగా పనిచేశారు. మన్మోమన్ కేబినేట్‌లో మంత్రిగా పనిచేశారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కావూరి మరణం రాజకీయ రంగానికి తీరని లోటుగా పలువురు నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఏపీ మంత్రి నారా లోకేశ్, పలువురు నేతలు కావూరి సాంబశివరావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. కావూరి సాంబశివరావు మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి అత్యంత బాధాకరమని తెలిపారు. మచిలీపట్నం, ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి ఐదుసార్లు ఎంపీగా గెలిచి, కేంద్రమంత్రిగా పనిచేసిన కావూరి సాంబశివరావు మరణం తీరని లోటని పేర్కొన్నారు. రాజకీయ, వ్యాపార రంగంలో కావూరిది ప్రత్యేక ముద్ర అని కొనియాడారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు. కావూరి సాంబశివరావు మృతి పట్ల కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. మాజీ కేంద్రమంత్రి, బీజేపీ నేత కావూరి సాంబశివరావు అనారోగ్యంతో కన్నుమూశారని తెలిసి విచారం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. ఐదుసార్లు ఎంపీగా, కేంద్రమంత్రిగా వారు ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. రాజకీయంలో వారికున్న సుదీర్ఘ అనుభవంతో.. ప్రజాసమస్యలపై పార్లమెంటు లోపలా, బయటా తన గళాన్ని వినిపించారని ప్రశంసించారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. కావూరి సాంబశివరావు మృతిపట్ల మంత్రి నారా లోకేశ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కావూరి సాంబశివరావు మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఐదుసార్లు ఎంపీగా గెలిచి, కేంద్రమంత్రిగా పనిచేసి రాష్ట్ర ప్రగతి కోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. తన నియోజకవర్గ అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని ప్రశంసించారు. కావూరి సేవలు చిరస్మరణీయమని అన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని దేవుడిని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నానని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.కావూరి సాంబశివరావు మరణం పట్ల కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ప్రజాసేవ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ధీశాలి కావూరి అని కొనియాడారు. పార్లమెంటులో ప్రజా సమస్యలపై నిరంతరం గళం వినిపించిన గొప్ప నాయకుడు కావూరి అని ప్రశంసించారు. ఆయన మరణం తెలుగు రాష్ట్రాల రాజకీయాలకు, ముఖ్యంగా బీజేపీ కుటుంబానికి తీరని లోటని భూపతిరాజు శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. కావూరి సాంబశివరావు మృతికి మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి సంతాపం వ్యక్తం చేశారు. కావూరి మరణం అత్యంత బాధాకరమని అన్నారు. కావూరి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని పనబాక లక్ష్మి పేర్కొన్నారు. కావూరి సాంబశివరావు మృతి పట్ల మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటని అన్నారు. రాజకీయ, వ్యాపార రంగాల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకుడు కావూరి అని కొనియాడారు. మచిలీపట్నం, ఏలూరు నుంచి 5 సార్లు ఎంపీగా గెలిచిన నిబద్ధత గల నేతను కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని లగడపాటి రాజగోపాల్ తెలిపారు.

## వివేకా హత్య కేసులో సుప్రీం విచారణ

**- అవినాశ్ బెయిల్ రద్ద పిటిషన్లు తిరస్కరించిన సుప్రీం**

**న్యూఢిల్లీ, మార్చి11 :** మాజీ మంత్రి వివేకా హత్య కేసులో సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ కేసులో మూడో సప్లిమెంటరీ ఛార్జిషీట్ దాఖలు చేసినట్లు కోర్టుకు సీబీఐ తెలిపింది. తమ దర్యాప్తు పూర్తి చేసినట్లు సీబీఐ తరపు న్యాయవాది చెప్పారు. తాము లేవనెత్తిన అంశాలపై దర్యాప్తు జరగలేదని సునీత తరపు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. దీంతో ఈ కేసుకు సంబంధించి ట్రయల్ కోర్టును ఆశ్రయించ వచ్చని జస్టిస్ ఎంఎం సుందరేశ్ ధర్మాసనం పేర్కొంది. ట్రయల్ కోర్టులో సెక్షన్ 207 కింద దాఖలైన అన్ని పిటిషన్లపై నాలుగు వారాల్లో విచారణ ముగించి తీర్పు వెలువరించాలని ఆదేశించింది. కడప వైసీపీ ఎంపీ అవినాశ్‌రెడ్డితో పాటు మిగతా వారి బెయిల్ రద్దు చేయాలంటూ వివేకా కుమార్తె సునీత దాఖలు చేసిన పిటీషన్లను సుప్రీం ధర్మాసనం తిరస్కరించింది. మూడో సప్లిమెంటరీ చార్జిషీట్ దాఖలు చేసినట్లు న్యాయస్థానానికి సీబీఐ అధికారులు తెలిపారు. తమ దర్యాప్తు పూర్తి చేసినట్లు సీబీఐ తరపు న్యాయవాది వెల్లడించారు. తాము లేవనెత్తిన అంశాలపై దర్యాప్తు జరగలేదని సుప్రీంకోర్టుకు సునీత తరఫు న్యాయవాది సిద్దార్థ లూథ్రా వివరించారు. ఈ కేసుకు సంబంధించిన అన్ని విషయాలు, ఆధారాల కోసం ట్రయల్ కోర్టును ఆశ్రయించవచ్చని జస్టిస్ ఎంఎం సుందరేశ్ ధర్మాసనం స్పష్టం చేసింది. ట్రయల్ కోర్టులో సెక్షన్ 207 కింద దాఖలైన అన్ని పిటిషన్లపై నాలుగు వారాల్లో విచారణ ముగించి తీర్పు వెలువరించాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఛార్జిషీట్ దాఖలు పూర్తి అయినందున నిందితుల బెయిల్ రద్దు పిటిషన్లపై విచారణ జరపాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. నిందితుల బెయిల్ రద్దు చేయాలని దర్యాప్తు సంస్థ, సునీత దాఖలు చేసిన పిటిషన్లను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. ఈ కేసులో ట్రయల్ త్వరగా పూర్తి చేయాలని ట్రయల్ కోర్టును సుప్రీంకోర్టు ఆదేశించింది.

# నేటి మనదేశమ్ సంపాదకీయం

## జల్‌జీవన్‌తో శాశ్వత నీటి సమస్య పరిష్కారం అయ్యేనా ?

ఏటా వరదలు, నీటి కరువు సాధారణం అయ్యింది. వర్షాకాలంలో వరదలు ముంచెత్తితే..ఎండాకాలంలో మంచినీటి కటకటలు తప్పడం లేదు. ఈ సమస్య పరిష్కరానికి ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకోవడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సమస్యపై స్పష్టమైన అవగాహన కలగడం లేదు. మనకు ఎన్నో జీవనదులు, సహజసిద్ద వనరులు ఉన్నా, వాటిని వినియోగించడం ఎలా అన్న ఆలోచన చేయడం లేదు. ఎండాకాలం రాగానే తాత్కాలిక పథకాలతో మంచినీటి సమస్యను గట్టెక్కిస్తున్నారు. ఇకపోతే కేంద్రం జల్‌జీవన్ మిషన్ కింద లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నా..శాశ్వత పరిష్కారం చూపడం లేదు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ కొళాయి ద్వారా రక్షిత మంచినీరు అందించే జల్ జీవన్ మిషన్ పథకం అమలు కాలపరిమితిని కేంద్ర ప్రభుత్వం 2028 డిసెంబరు వరకు పొడిగించింది. 2019-2024 వరకే పరిమితమైన ఈ పథకం చాలా రాష్ట్రాల్లో పూర్తిస్థాయిలో అమలుకాని విషయాన్ని ప్రభుత్వం పరిగణనలో తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం దీనిపై నిర్ణయం తీసుకుంది. ఈ పథకం మొత్తం కేటాయింపులను రూ.8.69 లక్షల కోట్లకు పెంచింది. ఇందులో కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన రూ.2.08 లక్షల కోట్ల నుంచి రూ.3.59 లక్షల కోట్లకు పెంచాలని నిర్ణయించింది. దీనివల్ల రాష్ట్రాలకు రూ.1.51 లక్షల కోట్ల అదనపు ప్రయోజనం కలగనుంది. పథకం అమలును పర్యవేక్షించేందుకు జాతీయస్థాయిలో సుజలం భారత్ పేరుతో ఒక డిజిటల్ ఫ్రేమ్‌వర్క్‌ను అమల్లోకి తేనుంది. దీనికింద ప్రతి పల్లెను ఒక సుజల గ్రామంగా గుర్తించి ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయిస్తారు. ఈ పథకం కింద చేపట్టిన పనులు పూర్తయినట్లు గ్రామపంచాయతీలు ధ్రువీకరించి, ప్రతి ఇంటికీ కొళాయి నీరు అందించేందుకు సిద్ధమైనట్లు ప్రకటించాల్సి ఉంటుంది. ఆ తర్వాతే పథకం నిర్వహణకు అవసరమైన యంత్రాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటుచేస్తాయి. పథకాన్ని ప్రజలు సొంతం చేసుకొని సామాజికంగా, ఉమ్మడిగా నిర్వహించేలా ప్రోత్సహించేందుకు ఏటా 'జల్ ఉత్సవ్' కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. అన్ని గ్రామాలనూ 'హర్‌ఘర్ జల్' గ్రామాలుగా తయారు చేస్తామని ప్రకటించారు. అయితే ఈ పథకానికి అవసరమైన నీటి వనరులను సమకూర్చడంలో మాత్రం రాష్ట్రాలు దృష్టి సారించడం లేదు. జల్‌జీవన్ పథకం అమల్లో ఉన్నా గ్రామాల్లో మంచినీటి సమస్యలు తీరడం లేదు. కారణం నీటి వనరులను వినియోగించక పోవడమే. వేసవి వస్తున్నదంటే మంచినీటికి కటకటలాడాల్సిన పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలని ప్రజలు ఆందోళన చెందడం సర్వసాధారణ మైపోతున్నది. పాలకుల అసమర్థత, కొందరు అధికారుల అవినీతి, అవగాహనారాహిత్యంతో పాటు ప్రకృతి సహాయనిరాకరణ కూడా తోడుకావడంతో అందుబాటులో ఉన్న కలుషిత నీటిని తాగి రోగాల బారిన పడుతున్నారు. ప్రజల్లో అవ గాహనలోపం కారణంగా భూగర్భజలాల సమస్య రాను రాను తీవ్ర రూపం దాల్చుతున్నది. మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు ఇప్పటి నుంచే పటిష్టమైన ప్రణాళికతో యుద్ధప్రాతిపదికపై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. వేసవి వచ్చిందంటే తెలుగు రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాల్లో నగరాలు, పట్టణాల్లో మంచినీటి వ్యాపారం అదుపు లేకుండాపోతున్నది. ఇప్పుడు ఈ వ్యాపారం నగరాలకేకాక, మండల కేంద్రాలకు, గ్రామాలకు శివారు పల్లెలకు కూడా విస్తరించింది. ఎలాంటి అనుమతులు లేకుండానే ఇష్టానుసారంగా మంచినీటి పేరుతో కోట్లాది రూపాయల వ్యాపారం జరుగుతున్నాఅడిగేవారు, అడ్డగించేవారు లేకుండా పోతున్నారు. కలుషితనీరు అనేక వ్యాధులకు కారణాలవుతున్నాయి. పాలకులు మంచినీటి విషయంలో ప్రత్యేక చర్యలుతీసుకోవాల్సిన అవసరం ఉంది. భూగర్భజలాల మట్టాలు తగ్గిపోవడం మానవాళికి ఏ మాత్రం క్షేమంకాదు. ఇకపోతే లక్షలాది ఎకరాలకు సరి పోయే వేలాది టిఎంసిల నీరు వివిధ నదుల ద్వారా పొంగిపొర్లి యేటా సముద్రంపాలవుతున్నది. ఇప్పటికీ దేశంలోని ప్రజలందరికీ కనీస అవసరమైన గుక్కెడు స్వచ్ఛమైన నీరు అందించ లేని అధ్వాన్న పరిస్థితుల్లో ఉన్నాం.దేశవ్యాప్తంగా ఇప్పటివరకు లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు. పెడుతున్నా రు. కానీ వ్యయం చేస్తున్న నిధుల్లో ఏ మేరకు క్షేత్ర స్థాయి వరకు వెళ్లి ప్రజలకు ఉపయోగపడుతున్నాయనేదే ప్రశ్న. కరవుల్లోనే కాదు వర్షాలు సమృద్ధిగా కురిసిన సంవత్సరాల్లో అనేక ప్రాంతాల్లో మంచినీటి సమస్యతీవ్రంగా ఉంటుంది. ఈసారి వేసవిలో నీటికొరత తీవ్రంగా ఉండే అవకాశాలు న్నట్లు భూగర్భశాస్త్రజ్ఞులు అంచనా వేస్తున్నారు. బోరు బావుల వినియోగం దేశవ్యాప్తంగా విపరీతంగా పెరిగిపో తున్నది. విద్యుత్ డిమాండ్ తోపాటు నీటి వృధా కూడా పెరుగు తున్నదనే చెప్పొచ్చు. తగ్గిపోతున్న భూగర్భ జలాల భర్తీకి అవసరం మేరకు ప్రయత్నాలు జరగకపోవడంతో దేశం లోని అనేక రాష్ట్రాల్లో నీటి మట్టాలు పడిపోతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే భూగర్భ జలాలు పూర్తిగా అంతమయ్యే పరిస్థితులు ఏర్పడవచ్చునని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నానాటికీ బోరుబావుల మీద ఆధారపడాల్సిన పరిస్థితి పెరిగిపోతే అనేక అనర్థాలకు దారితీస్తున్నది. భూగర్భ జలాల వినియోగం మూడింతలు పెరగడం వల్ల భూగర్భ జలమట్టాలు పడిపోతున్నాయి. దేశరాజధాని ఢిల్లీతో సహా పంజాబ్, రాజ స్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్లో ఇష్టానుసారంగా లక్షలాది కోట్ల లీటర్ల భూగర్భజలాలు తోడేస్తున్నారు. దేశంలో మూడోవంతు జిల్లాల్లో అనేక ప్రాంతాల్లో భూగర్భజలాలు తాగు యోగ్యమైనవి కావని గతంలోనే కేంద్రం అంగీకరించింది. రాబోయే వేసవిలో మంచినీటి కొరతను దృష్టిలో పెట్టుకుని ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సి ఉంది.

# 27వ వార్డులో 1 కోటి 94 లక్షలతో కళ్యాణ మండపాల నిర్మాణం కొరకు

## శంకుస్థాపన చేసిన విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ మరియు 27వ వార్డ్ కార్పొరేటర్ గొలగాని వీరరావు బుజ్జి

- దొండపర్తి వద్ద 1 కోటి 28 లక్షల రూపాయలతో శిథిలావస్థకు చేరిన జీవీఎంసీ దొండపర్తి స్థానే జి+2 తరహాలో నూతన కళ్యాణ మండపం నిర్మాణం
- ఐ ఎస్ బి నగర్ వద్ద 34 లక్షలతో జి+1 తరహాలో నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణం
- భగత్ సింగ్ కోలనీ వద్ద 32 లక్షలతో జి+1 తరహాలో నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణం
- స్థానిక కార్పొరేటర్ శ్రీ వీరారావు(బుజ్జి) మరియు కూటమి నాయకులతో ప్రారంభించిన ఎమ్మెల్యే
- నియోజకవర్గంలో నిరంతర ప్రక్రియగా కొనసాగుతున్న శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు





**విశాఖపట్నం, మార్చి 11 (నేటి మనదేశమ్) :** 27వ వార్డు పరిధిలో దొండపర్తి వద్ద 1 కోటి 28 లక్షల రూపాయలతో కళ్యాణ మండపం, ఐ ఎస్ బి నగర్ వద్ద 34 లక్షలతో కమ్యూనిటీ హాల్, భగత్ సింగ్ కోలనీ వద్ద 32 లక్షలతో కమ్యూనిటీ హాల్ లను దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ స్థానిక కార్పొరేటర్ శ్రీ వీరరావు బుజ్జి కూటమి వార్డు నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 27 వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. వార్డు పర్యటనలో తమ దృష్టికి వచ్చిన ప్రతి పనిని నెరవేర్చుమని ఏమైనా మిగిలి ఉన్న పనులు తమ దృష్టికి వచ్చినట్లయితే పూర్తి చేస్తామని తెలియజేశారు. నెహ్రూ బజార్ ఆధునీకరణ తో పాటు మిగిలి ఉన్న పెండింగ్ పనులను అతి త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చామని మరొకసారి గుర్తు చేశారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శ్రీ మల్లయ్య నాయుడు, ఈఈ వెంకటేశ్వరరావు, ఏఈ నిహారిక, ఏపీడీవో పద్మావతి, వార్డ్ సి.ఓ. సునీత, 27వ వార్డ్ టీడీపీ అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ రెడ్డి, వార్డ్ టీడీపీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శివప్రసాద్, బీజేపీ సీనియర్ నాయకులు ప్రకాశ్ రెడ్డి , వార్డ్ టీడీపీ నాయకులు మజ్జి వెంకట సత్యనారాయణ, ఆశిష్, గురునాథ రావు, కనకారావు, గంగరాజు, నాగేంద్ర రెడ్డి, శంకర్ రెడ్డి, తాతబాబు, రాంబాబు రెడ్డి, సూరిబాబు, శ్యాంప్రసాద్, సింహాద్రి, బొట్ట శంకర్, రవి, సన్యాసి రావు, నవీన్, ప్రసాద్, కోరాడ రమణ, నాగశేషాద్రి, చల్లపల్లి కోటేశ్వర రావు, కోరాడ కోటి, గణేష్, చిన్న, కనకరాజు, మోహన్, గారి చిన్నా, తెలుగు మహిళలు రోజా, సుజాత, సుగుణ, దేవి, అచ్చియమ్మ, సత్యవతి, జనసేన నాయకులు పెద్దరాజు, సతీష్, గోవింద రెడ్డి, వీరమహిళ లలితా రమేష్, బీజేపీ వార్డ్ అధ్యక్షుడు ఈశ్వర రావు ఆర్పీలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**ఘనంగా కార్పొరేటర్ గొలగాని వీరరావు బుజ్జి జన్మదిన వేడుకలు**

27వ వార్డ్ తెలుగుదేశం పార్టీ మరియు కూటమి నేతలు ఆధ్వర్యంలో 27 వార్డు కార్పొరేటర్ శ్రీ గొలగాని వీరరావు బుజ్జి జన్మదినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని కేక్ కటింగ్ చేసి అనంతరం బొకే అందజేసి, శాలువా వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ గొలగాని వీరరావు బుజ్జి సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో ఉండాలని మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు..

# గుంతలమయంగా గిరిజాల జంక్షన్

- నిత్యం ప్రమాదాలకు కారణం అవుతున్న గుంతలు
- ఆర్ అండ్ బి అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ప్రయాణికులకు ఇక్కట్లు



గిరిజాల జంక్షన్లో గోతుల రహదారులు ప్రయాణిస్తున్న వాహనాలు



ప్రమాదకరంగా ఊసలు తేలిన ఆర్ఓబి ప్రాంతం

**కొత్తవలస, మార్చి 11 నీటి మన దేశం ప్రతినిధి :-** కొత్తవలస మండల కేంద్రం నుంచి విజయనగరం వెళ్లే ప్రధాన రహదారిలో ఎక్కడికి అక్కడ గుంతలు సుదర్శనమివ్వడంతో అటుగా ప్రయాణించే ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ ప్రైవేట్ కాలేజీలు బ్యాంకుల కు వెళ్లే వారితోపాటు ప్రయాణికులు గుంతల రహదారిలో ప్రయాణం చేయలేక తీవ్ర ఇబ్బందులు పడటమే కాకుండా ఒక్కో సందర్భంలో ప్రమాదాలు సైతం జరిగి క్షతగాత్రులు అవుతున్న ఇదే రహదారి గుండా జిల్లా అధికారులురాకపోకలు సాగిస్తుంటారు కానీ సంబంధిత శాఖ అధికారులతో చర్చించి గుంతలు పూడ్చి ప్రమాదాలు అరికట్టే ప్రయత్నం చేయటం లేదని ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారుమరో పక్క చిన్నరావుపల్లి వద్ద ఉన్న ఆర్ఓబి ఎక్కడికి అక్కడ గుంతలు పడి ఊసలు తేలి ప్రమాదగంటికలు మోగిస్తున్నాయి ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రహదారి మరమత్తులు చేసి అటుగా ప్రయాణం సాగించే ప్రయాణికులకు విద్యార్థులకు అందరికీ రాకపోకలు సుఖమం చేయాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు

# అంతర్ విశ్వవిద్యాలయాల హ్యాండ్ బాల్ పోటీలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఎంపిక



**భీమునిపట్నం మార్చి 11 నేటి మనదేశమ్ :** దక్షిణ భారత జాతీయ స్థాయి అంతర్ విశ్వ విద్యాలయాల హ్యాండ్ బాల్ పోటీలకు భీమునిపట్నం ఎస్విఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఎంపికయ్యారనీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. పి. సురేఖ తెలిపారు. విశాఖ, మున్సిపల్ స్టేడియంలో ఫిబ్రవరి 2 న నిర్వహించిన హ్యాండ్ బాల్ పోటీలలో బి.ఎస్సీ జువాలజీ ద్వితీయ సంవత్సరం చదువుచున్న ఏ. సౌజన్య, బి ఎస్సీ జువాలజీ మొదటి సంత్సరం చదువుచున్న ఎం. నీలావతి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపీక య్యారనీ చెప్పారు. వీరు మార్చి 22 నుండి 26 వ తేదీ వరకు మహాత్మా గాంధీ యూనివర్సిటీ, కొట్టయం (కేరళ రాష్ట్రము) లో నిర్వహించు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ హ్యాండ్ బాల్ పోటీల లో పాల్గొనున్నారనీ అన్నారు. ఈ విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేఖ అభినందిస్తూ జాతీయ స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షిచారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్. విష్ణు మూర్తి, ఐక్యూఎఎస్ కోఆర్డినేటర్ బి. ప్రసాద రావు,కళాశాల అధ్యాపకులు, అధ్యాపకే తర సిబ్బంది, విద్యార్థులు అభినందించినట్లు కళాశాల ఫీజికల్ డైరెక్టర్ డాక్టర్ పి. గౌరీ శంకర్ తెలిపారు.

# పన్ను బకాయిల వసూలులో జివిఎంసి కఠిన చర్యలు

## - 32వ వార్డులో ఇల్లు జప్తు




**విశాఖపట్నం, నేటి మనదేశమ్ ప్రతినిధి, మార్చి 11 :** జివిఎంసి పరిధిలోని 4వ జోన్, 32వ వార్డులో దీర్ఘకాలంగా ఆస్తి పన్ను చెల్లించని ఒక ఇంటిని అధికారులు మంగళవారం జప్తు చేశారు. జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు ఆదేశాల మేరకు రెవెన్యూ విభాగం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. రెవెన్యూ అధికారి టి.ఎస్. ఆన్ రాజు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో సచివాలయ కార్యదర్శులు ఈ చర్యలు చేపట్టారు. నగర అభివృద్ధికి సహకరిస్తూ, పెండింగ్‌లో ఉన్న ఆస్తి పన్ను బకాయిలను వెంటనే చెల్లించాలని ఆస్తిదారులకు అధి కారులు విజ్ఞప్తి చేశారు. బకాయిలు చెల్లించని పక్షంలో మరిన్ని జప్తు చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో..

వార్డు కార్యదర్శులు బంధం రమేష్, కిరణ్ యాదవ్, అనుష, వరలక్ష్మి, సంఘమిత్ర, విఆర్ఓ కుసుమ లక్ష్మి , ఇతర జివిఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**భీమునిపట్నం మార్చి 11 నేటి మనదేశమ్ :** వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు భీమిలి నియోజకవర్గం, ఆనందపురం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఈనెల 12 న నిర్వహించనున్నట్లు

విజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్, వైఎస్సార్ సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆరోజు ఉదయం 8 గంటలకు పార్టీ జెండా ఆవిష్కరించి, పలు కార్యక్రమాలు జరుననీ అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గోవాలనీ ఆయన కోరారు.

# దోమ కుట్టకుండా..



దోమలు కుట్టకుండా చూసుకోవాలంటే? ఏముంది.. పొడుగు చేతుల చొక్కాలు, ప్యాంటు ధరించాలి. ఇంట్లోకి దోమలు రాకుండా కిటికీలకు పరదాలు వేయాలి. మంచానికి దోమ తెర కట్టుకోవాలి. ఇంట్లో, పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. ఇవన్నీ తెలిసినవే. మరి సుగంధ ద్రవ్యాలు (పర్ఫ్యూమ్స్) చల్లుకోవటమూ మానెయ్యాలని తెలుసా? ఆశ్చర్యంగా అనిపించినా ఇది నిజం. సుగంధ ద్రవ్యాలు, సెంట్ లోషన్లకు దోమలు ఆకర్షితమవుతాయి మరి. దోమలు కుట్టకుండా చూసుకోవటానికి మరో మార్గం శుభ్రంగా ఉండటం. శరీరం చల్లగా ఉండటానికి చెమట తోడ్పడటం నిజమే గానీ దీనిలోని పదార్థాలు.. ముఖ్యంగా ల్యాక్టిక్ యాసిడ్ దోమలను ఆకర్షిస్తుంది. అంటే చెమట ద్వారా మనం దోమలకు మరింత చిరుతిండి లభించేలా చేస్తున్నామని అన్నమాట. కాబట్టి శారీరక శ్రమ, వ్యాయామం చేసిన తర్వాత శుభ్రంగా స్నానం చేయటం మంచిది. దీంతో శరీరానికి హాయి కలగటమే కాదు, దోమల బాధ కూడా తప్పొచ్చు.

# ఏసీల వాడకం ఇలా ...




బయట ఎండ ఎక్కువగా ఉందని చాలామంది ఏసీలో టెంపరేచర్‌ను బాగా తగ్గించేస్తుంటారు. రూమ్ చల్లగా ఉండాలని కనిష్ట ఉష్ణోగ్రతను 17, 18 డిగ్రీల వరకు తగ్గిస్తారు. కానీ. అది సరి కాదు అంటున్నారు నిపుణులు. ఏసీల పని సామర్థ్యం బాగుండాలంటే- 24 నుంచి 27 డిగ్రీల ఉష్ణోగ్రతల మధ్యనే ఉపయోగించాలని, అప్పుడే మన్నిక పెరుగుతుందని ఏసీలు కొనేటప్పుడు దాని రివ్యూ ఎలా ఉంది? మంచి కంపెనీయేనా? కాదా? అని చూస్తుంటారు. కానీ అది తమ గదికి సరిపోతుందా లేదా అనేది చాలామంది పట్టించుకోరు. కానీ ఏసీలు కొనుగోలు చేసేటప్పుడు గది విస్తీర్ణానికి తగినట్లుగా ఎంపిక చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. 120 నుంచి 140 అడుగుల విస్తీర్ణం ఉండే గదికి ఒక టన్ను కెపాసిటీ ఉన్న ఏసీ సరిపోతుంది. అంతకంటే తక్కువ కెపాసిటీ ఉన్న ఏసీలు కొని తెచ్చుకుంటే.. గదిని చల్లబరిచేందుకు చాలా సమయం తీసుకుంటుంది. దీనివల్ల ఏసీపై ఒత్తిడి పెరుగుతుంది. పైగా విద్యుత్‌ను కూడా ఎక్కువగా వినియోగించుకుంటుంది. ఇలా ఏసీలపై దీర్ఘకాలికంగా ఒత్తిడి పడితే తొందరగా పాడైపోయే అవకాశం ఉంటుంది. ఏసీ అవుట్ డోర్ యూనిట్‌లో కండెన్సర్ కాయిల్, ఫ్యాన్ ఉంటాయి. ఈ ఫ్యాన్ బయట గాలిని సంగ్రహించి కండెన్సర్ కాయిల్‌లోకి పంపిస్తుంది. అప్పుడు గదిలోకి చల్లటి గాలి వస్తుంది. అదే ఏసీ అవుట్ డోర్ యూనిట్‌పై ఎండ ఎక్కువగా పడితే బయట గాలిని చల్లగా మార్చే ప్రక్రియలో కండెన్సర్ కాయిల్‌పై ప్రభావం పడుతుంది. ఏసీ సామర్థ్యం తగ్గిపోతుంది సామర్థ్యం తగ్గకూడదంటే ఏసీ అవుట్ డోర్ యూనిట్‌ను వీలైనంత వరకు ఎండపడని చోటే ఉంచుకోవాలి. ఇక కొంతమంది అవుట్ డోర్ యూనిట్‌పై ఎండ పడకూడదనిబట్టతో కడుతుంటారు. ఫ్యాన్ తిరుగుతున్న సమయంలో ఆ బట్ట లోపలికి వెళ్లే ప్రమాదం ఉంది. ఏసీలను సర్వీస్ చేయించడం చాలా అవసరం. పట్టించుకోకుండా వదిలేస్తే ఫిల్టర్లు, డక్ట్‌లో దుమ్ము, ధూళి పేరుకుపోతాయి. కాబట్టి ఎప్పటికప్పుడూ దాన్ని తొలగించాలి. ఏడాదికి ఒక్కసారైనా ఏసీని సర్వీసింగ్ చేయించడం మంచిది. ఏసీ ఉన్న గదిలోని చల్లటి గాలి బయటికి పోకుండా ఉండేందుకు తలుపులు, కిటికీలు ఎల్లప్పుడూ మూసి ఉంచాలి. అద్దాల కిటికీలు ఉంటే ఎండ గదిలోకి రాకుండా దళసరి కర్టెన్లను వేయాలి. ఫ్రిజ్, టీవీ, కంప్యూటర్లు చాలా వేడిని ఉత్పత్తి చేస్తాయి. అవి ఏసీ గదుల్లో ఉంటే రూం చల్లబడటానికి చాలా సమయం తీసుకుంటుంది. ఏసీ నడుస్తున్న సమయంలో ఫ్యాన్ వేయడం వల్ల చల్లటి గాలి తొందరగా గది నలువైపులా వ్యాపిస్తుంది. రూం తొందరగా చల్లబడుతుంది. దీనివల్ల కరెంట్ ఆదా అవుతుంది.

# భారత్‌లో మరింత పెరగనున్న మధుమేహస్తులు




భారతదేశంలో మధుమేహస్తులు రాబోయే కాలంలో మరింత పెరగనున్నారని తాజా అధ్యయనం వెల్లడించింది. తాజా మెటాబలిక్ హెల్త్ నివేదికలో భారతదేశ జనాభాలో రాబోయే కాలంలో 101 మిలియన్ల మంది మధుమేహంతో బాధపడనున్నారని అంచనా వేసింది. గతంలో మెటాబాలిక్ హెల్త్ అధ్యయనాల్లో 70 మిలియన్లుగా ఉన్న జనాభా.. రాబోయే కాలంలో 100 మిలియన్లకు పైగా చేరనుందని ఈ అధ్యయనం వెల్లడించింది. అంటే గతం కంటే 44 శాతం ఎక్కువగా మధుమేహస్తులు పెరగనున్నారని పరిశోధకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే భారత్‌లో అదనంగా 136 మిలియన్ల మందికి ప్రీ డయాబెటిస్ ఉంది. ఇది రాబోయే కాలంలో డయాబెటిస్‌కి దారితీస్తుందని పరిశోధకులు భావిస్తున్నారు.కాగా, ఈ విషయంపై చెన్నైలోని ఎండిఆర్ఎఫ్ (మద్రాస్ డయాబెటిస్ రీసెర్చ్ ఫౌండేషన్)కి చెందిన పరిశోధకుడైన మోహన్ మాట్లాడుతూ.. 'ప్రీ డయాబెటిస్ ఉన్న ప్రతి ఒక్కరికీ మధుమేహం రాకపోవచ్చు.

# చేపల కూర రుచిగా!




నాకు చికెన్ చేయడం బాగా వచ్చు. కానీ చేపలు అంత రుచిగా రావడం లేదు. మావారికి చేపల కూరంటే చాలా ఇష్టం. ఏవైనా చిట్కాలుంటే చెబుతారా? ...నందిని, మెదక్‌ఏదో ఒకటి అని తెచ్చుకోకుండా ఈ సారి కొర్రమేను లాంటి చేపలని ఎంచుకోండి. అవి రుచిగా ఉంటాయి. రాళ్ల ఉప్పు, పసుపు వేసి చేపల్ని ఓ నాలుగైదు సార్లు కడిగేస్తే నీచు వాసన రాకుండా ఉంటాయి. పులుసు వండుతుంటే కాస్త నూనె ఎక్కువ వేయండి. రుచిగా ఉంటుంది. ఉల్లిపాయలు, టొమాటోలు గుజ్జు చేసి వేసుకుంటే పులుసు రుచిగా, కాస్త గ్రేవీ కూడా ఉండి కలుపుకోవడానికి బాగుంటుంది. అలాగే సన్న సెగమీద ఎక్కువ సేపు పులుసు మరిగి, నూనెపైకి తేలుతుంటే అప్పుడు చేపల కూరకి రుచి వస్తుంది. ముక్కలు వేశాక పదేపదే గరిటెతో కలిపేయొద్దు. ముక్కలు చెదిరిపోయి తినడానికి బాగుండదు. పులుసు ఆ రోజు కన్నా మరుసటి రోజు రుచిగా ఉంటుంది. ఫ్రై చేయాలనుకుంటే ముక్కలకి మసాలాలు పట్టించి ఓ పావుగంట వదిలేయండి. తర్వాత వేయించుకుంటే రుచిగా ఉంటుంది.

...చెఫ్ పవన్, హైదరాబాద్

# కీమాబాల్స్ విరగకుండా రావాలంటే...





మటన్‌కీమాని కొనేటప్పుడే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. కీమాతోపాటు తెల్లని ఫ్యాట్ ఉంటుంది దీనిని చికన అంటారు. దాన్ని కూడా కొద్దిగా వేయించుకోవాలి. అలాగే రిబ్స్ దగ్గర ఉండే లేత మాంసం సీనకూర అంటారు. దానిని కూడా వేసి కీమా కొట్టమనాలి. ఆ తర్వాత మాంసాన్ని శుభ్రం చేసుకుని, నీళ్లు లేకుండా పిండుకోవాలి. ఈ కీమాలో అల్లంవెల్లుల్లి, ఉల్లిపాయ ముక్కలు, కారం, ఉప్పు, ధనియాల పొడి, గరంమసాలా, సెనగ పిండి వేసి కలుపుతారు. ఇక్కడ సెనగపిండికి బదులుగా పుట్నాల పొడి వేసుకుంటే రుచి బాగుంటుంది. కరకరలాడుతూ వస్తాయి. అలాగే పచ్చి ఉల్లిపాయలు వేస్తే దానిలోని నీరు బయటకు వచ్చి ఉండలు విరిగిపోతాయి. బదులుగా వేయించిన ఉల్లిపాయలు కలిపితే మంచి రుచి వస్తుంది. పిండి కలిపేటప్పుడు ఎక్కువ నీళ్లు పోయొద్దు. కొంచెం గట్టిగా కలపాలి. అలాగే.. నూనె వేడెక్కాక ఉండలు వేసి వెంటనే కలపకూడదు. పావు నిమిషం ఆగి అప్పుడు కదపాలి. లేకపోతే విరిగిపోతాయి. ఎంత చేసిన విరుగుతున్నాయి అనుకొంటే ఒక గుడ్డు పగలకొట్టి కీమా మిశ్రమంలో వేయండి. రుచిగా, విరగకుండా వస్తాయి.

# బ్రెడ్ రోల్స్



**కావలసిన పదార్థాలు: బ్రెడ్ స్లయిసెస్: 8, ఆలుగడ్డలు: 2 (మధ్య రకానివి), ఉల్లిగడ్డ: ఒకటి, పచ్చిమిర్చి: నాలుగు, కొత్తిమీర తురుము: ఒక టేబుల్ స్పూన్, కారం: ఒక టీస్పూన్, ఉప్పు: తగినంత, ధనియాల పొడి: ఒక టీస్పూన్, నూనె: వేయించడానికి సరిపడా.**

కావలసిన పదార్థాలు:

బ్రెడ్ స్లయిసెస్: 8, ఆలుగడ్డలు: 2 (మధ్య రకానివి), ఉల్లిగడ్డ: ఒకటి, పచ్చిమిర్చి: నాలుగు, కొత్తిమీర తురుము: ఒక టేబుల్ స్పూన్, కారం: ఒక టీస్పూన్, ఉప్పు: తగినంత, ధనియాల పొడి: ఒక టీస్పూన్, నూనె: వేయించడానికి సరిపడా.

**బ్రెడ్ రోల్స్ తయారీ విధానం:** ముందుగా ఆలుగడ్డలను ఉడకబెట్టి పొట్టు తీసుకోవాలి. ఒక గిన్నెలో ఉడికించిన ఆలుగడ్డలు, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, ఉల్లిపాయ ముక్కలు, కారం, ఉప్పు, ధనియాల పొడి, కొత్తిమీర తురుము వేసి బాగా కలిపి ముద్దలా చేసుకోవాలి. బ్రెడ్ స్లయిసుల అంచులు తీసేసి నీటిలో ముంచి అరచేతిలో వేసుకుని నీరు పోయేలా ఒత్తి, మధ్యలో ఆలుగడ్డ మిశ్రమం ముద్దపెట్టి అంచులు మూసి బుల్లెట్లలా చేసుకోవాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి, వేయించడానికి సరిపడా నూనెపోసి, వేడయ్యాక చేసి పెట్టుకున్న రోల్స్ వేసి దోరగా వేయించుకుంటే బ్రెడ్ రోల్స్ రెడీ. టమాట సాస్, గ్రీన్ చట్నీ వీటికి చక్కని జోడీ.

# మామిడి తొక్కుల్లో ఈ వెరైటీలు ట్రై చేశారా?



మండే ఎండలతోనే మామిడి సీజన్ వస్తుంది. తినేందుకు రసాలు.. పచ్చడి పెట్టుకునేందుకు కాయలు పక్వానికి వచ్చే సమయం. నిల్వ పచ్చడి పెట్టుకునేవారు తోటలు, మార్కెట్‌ల చుట్టూ తిరిగి మంచి కాయలు కొనుగోలు చేసే పనిలో నిమగ్న మయ్యారు. తమ ఇంటి అవసరాలతోపాటు పచ్చళ్లు పెట్టి విక్రయించేవారికీ ఇది సమయమే.

మండే ఎండలతోనే మామిడి సీజన్ వస్తుంది. తినేందుకు రసాలు.. పచ్చడి పెట్టుకునేందుకు కాయలు పక్వానికి వచ్చే సమయం. నిల్వ పచ్చడి పెట్టుకునేవారు తోటలు, మార్కెట్‌ల చుట్టూ తిరిగి మంచి కాయలు కొనుగోలు చేసే పనిలో నిమగ్నమయ్యారు. తమ ఇంటి అవసరాలతో పాటు పచ్చళ్లు పెట్టి విక్రయించేవారికీ ఇది సమయమే. ఆహా ఏమి రుచి.. తినరా మైమరిచి.. అని నోరూరించే విధంగా పచ్చళ్లు తయారీ చేసే పనిలో లీనమయ్యారు. ఏప్రిల్, మే నెల వచ్చిందంటే మామిడికాయలు పక్వానికి రావ డంతో పప్పుతోపాటు ముక్కలను పచ్చడి పెట్టుకుని ఆ రుచిని ఆస్వాదిస్తుంటారు. ఏడాదికి సరిపడా పచ్చడి తయారు చేసి నిల్వ పెట్టుకుంటారు.

ఇంట్లో కూర లేకపోయినా భోజనంలో మామిడికాయ కారం వేసుకుని రుచిగా లాగించేస్తారు. పచ్చడిలో నెయ్యి లేదా మీగడ కలుపుకుని తింటే ఆ రుచి వర్ణనకందని విధంగా ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లో మామిడి కాయ పచ్చళ్లను వివిధ రకాలుగా పెట్టుకుంటారు. చిన్న రసాలు, గులాబీలు, మల్లిక, తోతాపురి, నాటు మామిడి కాయలతో పచ్చడి పెట్టుకుంటారు. చిన్న రసాల కాయలు మంచి పీచుతో ఉండి.. కారం కూడా ఎక్కువ కాలం మన్నడంతోపాటు రుచిగా ఉంటుంది. ముక్కలు గట్టిగా ఉండి పీచుకు కారం, ఉప్పు పట్టి టేస్టీగా ఉంటుంది.

మామిడి కాయలతో అనేక రకాల పచ్చళ్లు పెట్టుకోవచ్చు. తినాలనే కోరిక ఉండాలే కానీ రోజుకో రకం పచ్చడిని తినేయవచ్చు.

# ఎముకల ఆరోగ్యం దెబ్బతీసే కారణాలివే.!



ఎముకల ఆరోగ్యాన్ని కొన్ని విషయాలు దెబ్బ తీస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు. కదలకుండా ఎక్కువ సేపు ఒకే దగ్గర కూర్చోవడం, పడుకోవడం వల్ల ఎముకలు బలహీన పడతాయి. వ్యాయామం చేయకపోయినా బోన్స్ ఆరోగ్యం దెబ్బతింటుంది. ఫుడ్ సమయానికి తీసుకోకపోవడం, సూర్యరశ్మి తగలకపోవడం వంటి కారణాలతో ఎముకల దెబ్బతింటాయి. రోజూ 1000 నుంచి 1200 మి.గ్రా కాల్షియం ఉన్న ఆహారం తీసుకోవాలి. పాలు, గుడ్లు తినాలంటున్నారు.

# అధికంగా ఆవలింతలు వస్తున్నాయా?



సాధారణంగా నిద్రపోయే ముందు లేదా అలసటగా అనిపించినపుడు ఆవలింత వస్తుంది. అలా కాకుండా మరికొన్ని సందర్భాల్లోనూ ఆవలింతలు వస్తాయి. మగతగా ఉండటం, విసుగు అనిపించడం లేదా అలసటగా ఉన్నప్పుడు, నిద్ర లేమి, దీర్ఘకాలికమైన ఒత్తిడి, డీహైడ్రేషన్‌కు గురైనప్పుడు, నీరసంగా ఉన్నప్పుడు ఆవలింతలు వస్తాయి.


ఆవలింతలు తగ్గడానికి రోజూ సరైన నిద్ర అవసరం. మధ్యాహ్నం అతిగా నిద్రపోవడం నివారించాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.

# జీడిపప్పు తింటే కొలెస్ట్రాల్ పెరుగుతుందా?



డ్రైఫ్రూట్స్ తింటే ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ముఖ్యంగా జీడిపప్పు వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. అయితే, జీడిపప్పు తింటే కొలెస్ట్రాల్ పెరుగు తుందని కొందరు నమ్మకం. జీడిపప్పు తింటే కొలెస్ట్రాల్ పెరుగుతుందనే దాంట్లో ఏమాత్రం నిజం లేదు. జీడిపప్పు ఖచ్చితంగా రోగనిరోధక శక్తిని పెంచుతుంది. జీడిపప్పులో ప్రోటీన్, ఫైబర్, కార్బోహైడ్రేట్లు, ఫాస్ఫరస్, మెగ్నీ షియం, జింక్, థయామిన్, విటమిన్ బి6, విటమిన్ కె, ఐరన్, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి. జీడిపప్పు తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉండడంతో పాటు కాళ్ల నొప్పులు దూరమవుతాయి. జీడిపప్పు తినడం వల్ల చర్మానికి మేలు జరుగుతుంది. వయసుతో పాటు వచ్చే ముడతలను తగ్గిస్తుంది.

# నెయ్యి తింటే బరువు పెరుగుతారా? తగ్గుతారా?



నెయ్యి తింటే బరువు పెరుగుతారనేది అపోహ మాత్రమే. నిజానికి రోజూ నెయ్యి తీసుకోవడం వల్ల అధిక బరువు ఉన్నవారు బరువు తగ్గుతారు. అయితే రోజుకు ఒకటి లేదా రెండు టేబుల్ స్పూన్‌ల నెయ్యిని మాత్రమే తీసుకోవాలి. నెయ్యి తింటే బరువు పెరుగు తారనేది అపోహ మాత్రమే. నిజానికి రోజూ నెయ్యి తీసుకోవడం వల్ల అధిక బరువు ఉన్నవారు బరువు తగ్గుతారు. అయితే రోజుకు ఒకటి లేదా రెండు టేబుల్ స్పూన్‌ల నెయ్యిని మాత్రమే తీసుకోవాలి.

నెయ్యిలోని కొవ్వు పదార్థాలు మనకు మేలు చేస్తాయి. జీర్ణక్రియ మెరుగుపడుతుంది.

నెయ్యిని రోజూ తీసుకుంటే అల్సర్, జీర్ణ సమస్యల నుంచి ఉపశమం దక్కుతుంది. గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు తగ్గుతాయి. ఉదయం పరిగడుపున నెయ్యి తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ శుభ్రమవుతుంది. మలబద్ధకం సమస్య ఉండదు. ఆకలి మందగించిన వారు ఉదయాన్నే పరిగడుపున నెయ్యి తినడం వల్ల ఆకలి బాగా పెరుగుతుంది. నెయ్యి రోజూ ఆహారంలో తీసుకోవడం వల్ల చర్మం కాంతివంతమవుతుంది. వెంట్రుకలు ఆరోగ్యంగా ఉంటాయి. నెయ్యిలో ఉండే కన్జుగేటెడ్ లినోలిక్ యాసిడ్.. కేన్సర్, మధుమేహం రాకుండా కాపాడుతుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలోనూ నెయ్యి పనిచేస్తుంది. హృదయం పనితీరును మెరుగుపరుస్తుంది. తక్షణ శక్తిని ఇస్తుంది కూడా.



# పుష్కరాలకు ముందే పోలవరం పూర్తికి సన్నాహాలు మంత్రి నిమ్మల



**పోలవరం, మార్చి 11 (నేటి మనదేశమ్) :** విదేశీ నిపుణుల సూచనలతో నాణ్యతలో రాజీ లేకుండా గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం పూర్తికి సన్నాహాలు చేస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రంవాల్ నిర్మాణం, గ్యాప్-1, గ్యాప్-2, ఎర్త్ కం రాక్‌ఫిల్ డ్యాం ప్రాంతాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ప్రాజెక్టు కార్యాలయంలో జలవనరులశాఖ, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వ హించారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ...రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయ డానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందన్నారు. గత ప్రభుత్వ పాలన నిర్లక్ష్యం వల్ల ధ్వంసమైన డయా ఫ్రంవాల్‌ను సరిచేస్తే సరిపోతుందని నిపుణులు చెప్పినా నాణ్యత, ప్రజా భద్రతల విషయంలో రాజీ పడకూడదనే కొత్త డయా ఫ్రంవాల్ నిర్మించామని తెలిపారు. కొత్త డయా ఫ్రంవాల్ నిర్మాణం 1,372 మీటర్లకుగాను 1300 మీటర్ల వరకూ పనులు పూర్తయ్యాయని, ఈ నెలాఖరు నాటికి డయాఫ్రంవాల్ నిర్మాణం పూర్తవు తుందని చెప్పారు.

ప్రాజెక్టు ప్రధాన కాలువల అను సంధాన పనుల్లో ముఖ్యమైన కుడి, ఎడమ కాలువలను ఈ ఏడాది జూన్ నాటికి పూర్తి చేస్తామని తెలిపారు.

'మా వల్లే మీకు పరిహారం వచ్చిందంటూ' దళారులు, మధ్యవర్తులు నిర్వాసితులను మోసం చేస్తు న్నారని, ఇటువంటి వారి పట్ల అధికారులు కఠినంగా వ్యవహరించాలన్నారు.

# జాబ్ కేలండర్ విడుదల చేయాలి : డివైఎఫ్ఐ




**మాధవధార, మార్చి 11 (నేటి మనదేశమ్) :** రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జాబ్ కేలండర్ విడుదల చేయాలని, గత ఐదేళ్లుగా రెగ్యులర్ నోటిఫికేషన్ లేనందున నిరుద్యోగుల వయోపరిమితి 47కు పెంచాలని డివైఎఫ్ఐ నాయకులు రాజు, శ్రావణ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బిర్లా జంక్షన్ వద్ద డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల ముందు యువతకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఏటా జాబ్ కేలండర్ విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా ఇంతవరకు నోటిఫికేషన్లు లేవన్నారు. మూడు నెలలు క్రితం ముఖ్యమంత్రి 4.71 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారని, ఇప్పుడు యువజన సర్వీసుల శాఖ మంత్రి ఏకంగా 6.28 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని ప్రకటించడం యువతను తప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు. కేవలం కార్పొరేట్ సంస్థలు ఇచ్చే కమిషన్ కోసం రాష్ట్రంలో ఉండే విలువైన భూములను లూటీ చేసి వారికి అప్పగించి బయట మాత్రం ఉద్యోగాలు వస్తాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రోజు రోజుకు నిరుద్యోగం పెరుగుతుంటే అసెంబ్లీలో చర్చించి యువతకు భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వం కేవలం లడ్డు చుట్టూ రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు, లైబ్రరీయన్ పోస్టులు, యానిమల్ హస్బెండరి అసి స్టెంట్ పోస్టులను, ఇంజినీరింగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని, పది వేలకుపైగా పోలీస్ కానిస్టేబుల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో గత ఐదేళ్లుగా 4వేలకు పైగా ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలి పారు. పరిశ్రమలలో స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు రాంబాబు, సంతోష్, రమేష్, దేవుడు, శివ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ, సమానత్వానికై ఐక్య ఉద్యమాలు



**పాలకొండ, మార్చి 11 (నేటి మనదేశమ్) :** దేశ వ్యాప్తంగా మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యలు పరిష్కారానికి ఐక్య ఉద్యమాలకు మహిళలు సిద్ధం కావాలని ఐద్వా జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీదేవి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐద్వా, సిఐటియు, ఆధ్వర్యాన నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా స్థానిక డంపింగ్ యార్డు ఆవరణలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు వి.రామలక్ష్మి అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీదేవి ఇటీవల మహిళల పట్ల తీవ్రమైన దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని, బాలికలపై అత్యాచారానికి పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి మద్యం, డ్రగ్స్ విచ్చలవిడిగా సరఫరా కావడమే ప్రధానమైన కారణమని, వీటి నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మహిళలను ఉద్ధరిస్తామన్న పాలకులు రోజురోజుకు మహిళలపై భారాలు మోపుతున్నారని, ఇటీవల వంట గ్యాస్ ధరలు పెంచడమే ఇందుకు ఉదాహరణ అని తెలిపారు. ప్రభుత్వాలు ఆర్భాట ప్రచారాలు మాని మహిళల అక్షరాస్యత పెంపుదలకు, ఉపాధి కల్పించేందుకు, పని ప్రదేశాల్లో మహిళలు ఎదు ర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో మహిళా హక్కుల సాధనకు, సమస్యల పరిష్కా రానికై ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి గవర వెంకట రమణ, అంగన్వాడీ యూనియన్ నాయకులు మరిచర్ల సునీత, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి ఈశ్వర రావు, ప్రజాసంఘాల నాయకులు ఇల్లా పార్వతి, ఆదిలక్ష్మి, దాలమ్మ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు. మక్కువ : దేశంలో మహిళా రక్షణ చట్టాలు, హక్కుల కల్పన ప్రతిష్టంగా అమలు చేయా ల్సిన బాధ్యత ప్రభుత్వాల దేనని హెల్త్ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్ ఎన్.వర లక్ష్మి కాంతం పునరు ద్ధరించారు. మంగళవారం శ్రామిక మహిళ నాయకులు ఎల్.దాలమ్మ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శంబరలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పనిచేస్తున్నా నేడు అనేక ఆటంకాలు వస్తున్నాయని, మహిళలకు నేటికీ పని ప్రదేశాల్లో హక్కుల్లేవని ఆవేదన వ్యక్తం చేశారు. యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా మరింత కఠినం చేసి, ఆంక్షలు విధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ రోజున గ్యాస్ ధరను పెంచడమంటే మహిళలపై మరింత భారం మోపినట్లు అవుతుందని వక్తలు తెలిపారు. స్త్రీ సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేసిన నాడే సమాజం మరింత ముందుకు వెళ్ల గలదని, అందులో భాగంగానే బాలిక నిర్బంధ, ఉచిత విద్యను మరింత పకడ్బందీగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# ఉచితంగా ఎలుకల నివారణ మందు పంపిణీ



**అమలాపురం మార్చి 11 (నేటి మనదేశమ్) :** అమలాపురం మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో రైతులకు ప్రభుత్వం ద్వారా బ్రోమోడయోలిన్ అనే ఎలుకల నివారణ మందును బుధవారం ఉచితంగా పంపిణీ చేశారు. పంటలకు ఎలుకల వల్ల కలిగే నష్టాన్ని తగ్గించుట, రైతులకు పంట సంరక్షణలో సహాయపడుట లక్ష్యంగా ఏ వేమవరంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి కె. ప్రవీణ్ అన్నారు.వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతులకు ఎలుకల నివారణ పద్ధతుల గురించి అవగాహన కల్పించడంతో పాటు, బ్రోమోడయోలిన్ మందును ఎలా ఉపయోగించాలో కూడా వివరించారు. రైతులు తమ పంటలను రక్షించుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ధర పెంపును వ్యతిరేకిస్తూ పోస్టర్లు ఆవిష్కరణ




**పాలకొండ, మార్చి 11 (నేటి మనదేశమ్) :** బిజెపి ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్‌పై రూ.60, వాణిజ్య సిలిండర్‌పై రూ.115 పెంచడాన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ పాలకొండలో మంగళవారం నిర్వహించారు. సిఐటియు మండల అధ్యక్షులు బి.అమరవేణి అధ్యక్షతన జరిగిన పోస్టర్ ఆవిష్కరణలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణా రావు మాట్లాడుతూ యుద్ధం సాకుతో గ్యాస్ ధర పెంచడం వల్ల, సామాన్య మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దాడులను ఖండించారు. పశ్చిమ ఆసియాలో జరుగు తున్న యుద్ధం వల్ల గ్యాస్ ధరలు పెంచాల్సి వచ్చిందని కేంద్ర ప్రభుత్వం చెప్పడం సిగ్గుచేటని, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు పెద్ద కానుక ఇచ్చారని విమ ర్శించారు. పెంచిన గ్యాస్ ధరలు తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎం.శ్యామల, జి.శారద, కె. శారద, ఎల్. జయమ్మ, ఎస్. రజిని, జి. జెస్సీబారు, రాధా రాణి, ప్రభావతి, పి.శ్రీదేవి, ధనలక్ష్మి, గౌతమి, ఆశా, అంగ న్వాడీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# లేగదూడను చంపిన పులి



**పాలకొండ, మార్చి 11 (నేటి మనదేశమ్) :** పోలవరం జిల్లా రాజవొమ్మంగి మండలం మారేడుబాక పంచాయతీ జి.శరభవరం గ్రామ సమీప అటవీ ప్రాంతంలో లేగదూడపై పెద్దపులి దాడి చేసి హతమార్చింది. గ్రామస్తుల కథనం మేరకు.. మంగళవారం తెల్లవారుజామున జి.శరభవరం గ్రామ సమీపంలో కోసూరువీధికి చెందిన గణపతికి చెందిన లేగదూడపై పులి దాడి చేసింది. దూడ మెడ భాగంలో తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మరణిం చింది. ఘటనా స్థలాన్ని సబ్ డిఎఫ్ఒ సుబ్బారెడ్డి, రాజవొమ్మంగి రేంజర్ ఉషారాణి, ఫారెస్ట్ సిబ్బంది పరిశీలించారు. పులి పాదముద్రలను గుర్తించారు. రెండు రోజులుగా ఆకలితో ఉన్న పులి మూగ జీవాలను మట్టుబెట్టే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని పరిసర ప్రాంతాల వారిని అధికారులు హెచ్చరించారు. పులిని బంధించేందుకు నాగార్జున సాగర్ నుంచి వచ్చిన ప్రత్యేక శిక్షణ పొందిన బృందం అటవీశాఖ సిబ్బందితో కలిసి గాలింపు చర్యలు చేపట్టింది. పెద్దపులి కదలికలను గుర్తించి సురక్షితంగా పట్టుకునేందుకు అధికారులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. పెద్దపులి కదలికలపై ప్రత్యేక అధికారి బిఎస్ఎన్ మూర్తి, సిసిఎఫ్ శ్రీకంఠనాథరెడ్డి, డిఎఫ్ఒ శివకుమార్ నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నారు. పులి దాడి చేసి హతమార్చిన చిన్న పశువుకు రూ.ఐదు వేలు, పెద్ద పశువుకు రూ.15 వేలు నష్టపరిహారం అందజేయనున్నట్టు అధికారులు తెలిపారు.

# బాణసంచా తయారీ కేంద్రాల్లో ఎస్‌పి తనిఖీలు



**కాకినాడ, మార్చి 11 (నేటి మనదేశమ్) :** జిల్లాలోని పలు బాణసంచా తయారీ కేంద్రాల్లో ఎస్‌పి బిందుమాధవ్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మంగళవారం కరప పోలీస్ స్టేషన్ పరిధిలోని వేలంగి, నడకుదురు, ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగనాపల్లి, కొవ్వూరు గ్రామాల్లోని బాణసంచా తయారీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పేలుడు పదార్థాల నిల్వ విధానం, భద్రతా చర్యలు, అగ్నిమాపక పరికరాల అందుబాటు, యూనిట్లకు సంబంధించిన లైసెన్సుల చెల్లుబాటు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. పేలుడు పదార్థాల చట్టం ఇతర భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని యాజమాన్యాలను ఆదేశించారు. యూనిట్ యజమానులు, కార్మికులతో మాట్లా డిన ఆయన పేలుడు పదార్థాలను అత్యంత జాగ్రత్తతో నిర్వహించాలని, భద్రతా పరికరాలు తప్పనిసరిగా వినియోగించాలని, అనధికారికంగా తయారీ లేదా నిల్వ చేయరాదని హెచ్చరించారు.

నిబంధనలు ఉల్లంఘించే యూనిట్లపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసు కుంటామని ఎస్‌పి స్పష్టం చేశారు. జిల్లాలో ప్రజల భద్రత దృష్ట్యా ఇలాంటి తనిఖీలు తరచుగా కొనసాగుతాయని ఆయన తెలిపారు.

# ఆరోగ్య సంరక్షణలో మహిళలు కీలకం

## డాక్టర్ డి.లక్ష్మి తులసి




**విశాఖపట్నం, మార్చి 11 (నేటి మనదేశమ్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలోని ఎండాడలో ఉన్న డాక్టర్ లూక్స్ క్యాంపస్, సెయింట్ లూక్స్ స్కూల్ ఁ కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌తో కలిసి గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ "మహిళా నర్సులు: ఆరోగ్యవంతమైన విశాఖపట్నం నిర్మాణం" అనే కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమా నికి జీవీఎంసీ అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డి.లక్ష్మి తులసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో నర్సులు పోషిస్తున్న కీలక పాత్రను ఈ సందర్భంగా వారు చాటిచెప్పారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో నర్సింగ్ సిబ్బంది కీలకంగా నిలుస్తారని చెప్పారు. వైద్య, నర్సింగ్ వృత్తిలో అధికంగా మహిళలు ఉంటారని సమాజ ఆరోగ్య పరిరక్షణలో మహిళలు ఎంతో ప్రధాన భూమిక పోషిస్తున్నారన్నారు. కుటుంబ ఆరోగ్యంతో పాటు వారు సమాజ ఆరోగ్యాన్ని నిరంతరం సంరక్షిస్తున్నారన్నారు. సెయింట్ లూక్స్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. ప్రభావతి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగమల్లి సమక్షంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో నర్సింగ్ విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులు, అతిథులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

# వరికి మొవ్వ, దోమ పోటు సోకే అవకాశం



**పెద్దాపురం, మార్చి 11 (నేటి మనదేశమ్) :** వరి పంటలో వాతావరణ పరిస్థితులను బట్టి మొవ్వ పోటు, దోమపోటు అధికంగా సోకే అవకాశాలు ఉన్నాయని జిల్లా వ్యవసాయ శాఖ సంచాలకులు ఎన్.విజరు కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని వడ్లమూరు, గోరింట గ్రామాలలో వరి, మొక్కజొన్న, చిరు సంచుల ప్రదర్శన క్షేత్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి చేలు అంకురం ఏర్పడే దశలో ఉన్నాయన్నారు. ఈ దశలో పొటాస్ ఎరువును వినియోగించడం వల్ల తెగుళ్లు, పురుగులను తట్టుకుంటుందన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీలో రైతులందరూ తప్పకుండా రిజిస్ట్రీ చేయించుకుని 11 అంకెల విశిష్ట సంఖ్యను పొందాలన్నారు. రాబోయే కాలంలో ఈ విశిష్ట సంఖ్యను ఆధారంగా వ్యవసాయ శాఖ ద్వారా అందించే పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, సబ్సిడీపై ఎరువులు, ఇన్పుట్ సబ్సిడీలు రైతులకు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సంజరుకుమార్, దేవళ్ల సతీష్ కుమార్, నీటి సంఘం అధ్యక్షులు దేవళ్ళ బోసు, డిజఏసు బాబు, ఎఎంసి డైరెక్టర్ జలదాని సుబ్రహ్మణ్యం, కర్రి భాస్కర్‌రాజు, పచ్చిపాల ఏసు, విఎఎలు, విఆర్‌ఒలు, రైతులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులు కల్పించాలి

**విజయనగరం, మార్చి 11 (నేటి మనదేశమ్)** :గుంకలాం జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించి, స్థానికుల సమస్యలు పరిష్కరించాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి శంకరరావు డిమాండ్ చేశారు. మంగళవారం ఆ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోనే అతి పెద్ద మూడో కాలనీగా పేరు గాంచిన గుంకలాం జగనన్న లేఅవుట్‌లో కనీసం మౌలిక వసతులు లేవన్నారు. ప్రధాన రహదారి పాడైందని తెలిపారు. కాలనీలో 12,976 ఇళ్లు మంజూరు చేశారని, సుమారు 879 మంది ఆరు బ్లాకుల్లో నివాసం ఉంటున్నారని తెలిపారు.

ఇక్కడ చదువుకునేందుకు ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ, ఆరోగ్య కేంద్రాలు లేవని, తాగునీటి సౌకర్యం కల్పించలేదని చెప్పారు.

దొంగల బెడద తీవ్రంగా ఉందన్నారు. నైట్ పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాలన్నారు. తక్షణమే కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాలనీ నాయకులు శాంతి, సుధామాధవి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# కెమెరామెన్ పేల్చిన 'విశ్వంభర' బాంబులు



విపరీతమైన ఆలస్యానికి గురై, అభిమానుల సహనాన్ని పరీక్షిస్తూ వచ్చిన విశ్వంభర విడుదల తేదీ ఇప్పటికీ ఖరారు కాలేదు. రెండు సంక్రాంతులు అయిపోయినా ఎలాంటి అప్డేట్ లేక ఫ్యాన్స్ నుంచి నిరసన గళం వినిపిస్తోంది. జాప్యానికి కారణం విజువల్ ఎఫెక్ట్స్ అన్నది అందరికీ తెలిసిన విషయమే అయినా తాజాగా జరిగిన ఒక ఈవెంట్ లో ఈ సినిమా కెమెరామెన్ ఛోటా కె నాయుడు చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారాయి. కంప్యూటర్ గ్రాఫిక్స్ ఎక్కువగా ఉండే సినిమాల్లో కెమెరామెన్ బాధ్యత తక్కువగా ఉంటుందని, దర్శకులు ఏం కోరుకుంటారో దాన్నే మేమిస్తామని, క్వాలిటీ సరిగా రాకపోతే దానికి ఛాయాగ్రాహకుడిని బాధ్యుణ్ణి చేయడం ఎంత మాత్రం సరికాదని వివరించారు. అంజికి తల ఎత్తుకుని పని చేసిన నేనే ఇప్పుడు విశ్వంభరకు తల వంచుకుని చేయాల్సి వస్తోందని, నాలుగు వందల కోట్ల బడ్జెట్ కాబట్టి నా మాటే చెల్లుబాటు కావాలనే ధోరణి ఇక్కడ పనికి రాదనీ చెప్పి కొత్త ట్విస్ట్ ఇచ్చారు. విశ్వంభర నిర్మాణంలో ఉన్న టైంలోనే చోటా వల్లే కొంత సమస్య వచ్చిందనే పుకారు ఫిలిం నగర్ వర్గాల్లో చక్కర్లు కొట్టింది. దర్శకుడు వసిష్ఠ దాన్ని కొట్టేసినప్పటికీ గాసిప్పులు మాత్రం ఆగలేదు. పరోక్షంగా ఇవాళ చోటా కె నాయుడు దాని గురించి క్లారిటీ ఇచ్చినట్టే. బెస్ట్ అవుట్ ఫుట్ కోసం టీమ్ ఇంకా కష్టపడుతూనే ఉందని, తనవరకు చేయాల్సింది ఇంకేం లేదని కుండబద్దలు కొట్టారు. కాకపోతే తలవంచి పని చేయడమనే మాటే రకరకాల అర్థాలు తీస్తోంది. చోటా కె నాయుడు చెప్పిన ప్రకారం ఇలాంటి సిజి మూవీస్ కి కెమెరామెన్ తో పాటు ఒక స్పెషలిస్ట్ టెక్నీషియన్ ఉంటాడని, అతని అంగీకారం లేకుండా ఒక్క ఫ్రేమ్ కూడా ఓకే కాదని చెప్పిన ఇంకో ఝలక్ ఇచ్చారు. ఏది ఏమైనా ఇప్పుడీ టాపిక్ పుణ్యమాని విశ్వంభర మరోసారి వార్తల్లోకి వచ్చేసింది. చిరంజీవితో చూడాలని ఉంది, అంజి లాంటి ఎన్నో టాప్ నాచ్ బ్లాక్ బస్టర్స్ కు పని చేసిన ఛోటా కె నాయుడుకి విశ్వంభర విషయంలో ఇలాంటి అనుభవం ఎదురు కావడం విచిత్రం. వసిష్ఠ డెబ్యూ మూవీ బింబిసారకు ఛాయాగ్రహణం అందించింది కూడా ఛోటా కె నాయుడేనన్న విషయం ఇక్కడ మర్చిపోకూడదు.




## డైరెక్టర్ హైప్ ఇస్తుంటే... నాగ్ ఫ్యాన్స్‌కు టెన్షన్



టాలీవుడ్ సీనియర్ హీరో అక్కినేని నాగార్జున వరుసగా తమిళ నటులు, టెక్నీషియన్లతో పని చేస్తున్నాడు. గత ఏడాది ధనుష్‌తో కలిసి నాగ్ నటించిన కుబేర ఓ మోస్తరు ఫలితాన్ని అందుకుంది. కానీ సూపర్ స్టార్ రజినీకాంత్ సినిమా కూలీలో విలన్ పాత్ర పోషించిన నాగ్‌కు నిరాశ తప్పలేదు. ప్రి రిలీజ్ హైప్ వల్ల సినిమాకు ఓపెనింగ్స్ వచ్చాయి కానీ.. కంటెంట్ పరంగా కూలీ తీవ్ర నిరాశకు గురి చేసింది. నాగ్ పాత్ర విషయంలో ఎంతో ఊహించుకున్న అభిమానులకు తీవ్ర నిరాశ తప్పలేదు. ఈ సినిమాలో నాగ్ క్యారెక్టర్ గురించి రిలీజ్ ముంగిట దర్శకుడు లోకేష్ కనకరాజ్ మామూలు హైప్ ఇవ్వలేదు. చివరికి చూస్తే.. అంతన్నాడింతన్నాడే.. పాట గుర్తుకొచ్చింది నాగ్ క్యారెక్టర్ చూసి. తమిళ హీరోలు తెలుగు దర్శకుల వైపు చూస్తుంటే.. నాగ్ చిత్రంగా వరుసగా తన రెండో సినిమాను కూడా తమిళ దర్శకుడితోనే చేయడం ఒకింత ఆశ్చర్యానికి గురి చేసింది. పైగా అది నాగ్ వందో సినిమా కావడం గమనార్హం. తమిళ యువ దర్శకుడైన రా.కార్తీక్.. నాగ్ మైల్ స్టోన్ మూవీని డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ సినిమా గురించి ఇప్పటిదాకా ఎక్కడా మాట్లాడని రా.కార్తీక్.. తొలిసారి తమిళ మీడియాతో మాట్లాడాడు. అతను నాగ్‌కు ఎలవేషన్ ఇచ్చాడు. నాగ్ వందో సినిమా చిత్రీకరణ ప్రస్తుతం నాన్‌స్టాప్‌గా జరుగుతోందని చెప్పిన కార్తీక్.. ఈ సినిమాలో నాగ్ సూపర్ స్టైలిష్‌గా కనిపిస్తాడని చెప్పాడు. శివ, రక్షకుడు, కూలీ సినిమాల్లో ఎలా అయితే స్టైలిష్ అవతారంలో కనిపించాడో.. అంతే అందంగా ఈ సినిమాలోనూ ఉంటాడన్నాడు. ఈ సినిమాలో నాగ్ మల్టిపుల్ గెటప్స్‌లో కనిపిస్తాడని కూడా కార్తీక్ వెల్లడించాడు. వందో సినిమాకు తెలుగు దర్శకుడిని కాక, తమిళుడైన తననే ఎందుకు ఎంచుకున్నారని అడిగితే.. నీతో నాకు ఓకే అని నాగ్ చెప్పినట్లు కార్తీక్ తెలిపాడు. తన కెరీర్ ఆరంభంలోనే మణిరత్నం సార్‌తో గీతాంజలి చేసిన విషయాన్ని నాగ్ గుర్తు చేసినట్లు కార్తీక్ వెల్లడించాడు. నాగ్ గురించి కార్తీక్ ఇచ్చిన ఎలివేషన్ బాగుంది కానీ.. లోకేష్ కనకరాజ్‌లా విషయం తక్కువ బిల్డప్ ఎక్కువలా కాకుండా మంచి పాత్ర, సినిమాతో నాగ్ మైల్‌స్టోన్ మూవీని మెమొరబుల్‌గా మార్చాలని అక్కినేని అభిమానులు కోరుకుంటున్నారు.

# మహేష్ అభిమానులకు హరీష్ సారి





సోషల్ మీడియాలో చాలా అలెర్ట్ గా ఉండాలి. ముఖ్యంగా సెలబ్రిటీలు బిజీగా షెడ్యూల్స్ లో ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా క్షణాల వ్యవధిలో నెగటివ్ విషయాలు వైరల్ అయిపోతాయి. నిన్న రాత్రి ఉస్తాద్ భగత్ సింగ్ ని ఉద్దేశించి ఒక అభిమాని బాబ్ రికార్డులు లేపేయాలనే అర్థం వచ్చేలా ట్వీట్ చేశాడు. దానికి స్పందించిన హరీష్ శంకర్ పూర్తిగా చదవకుండానే తథాస్తు అని బదులు ఇచ్చి రీ ట్వీట్ చేశారు. సెకండ్ల వ్యవధిలో జరిగిన తప్పును అర్థం చేసుకుని వెంటనే డిలీట్ చేశారు. ఈలోగానే దాన్ని స్క్రీన్ షాట్లు, వీడియో రూపంలో క్యాప్చర్ చేసిన ఇతర ఫ్యాన్స్ దాన్ని వైరల్ చేశారు. దీంతో మహేష్ బాబు ఫ్యాన్స్ కి ఆగ్రహం కలిగింది. రికార్డులు లేపేయాలని ఉద్దేశించి అతనెవరో పెట్టిన ట్వీట్ కి ఇలా రిప్లై ఇవ్వడం ఏమిటని హరీష్ ని నిలదీస్తూ ఆన్ లైన్ హంగామా చేశారు. డ్యామేజ్ చాలా దూరం వెళ్తోందని గుర్తించిన హరీష్ శంకర్ తాజాగా ఎక్స్ అకౌంట్ లో ఒక సుదీర్ఘమైన మెసేజ్ ద్వారా తన ఉద్దేశాలు వివరించి మనోభావాలు దెబ్బ తిన్న వాళ్లకు క్షమాపణ చెప్పారు. ప్రాక్టికల్ గా చూసుకుంటే స్టార్లను హ్యాండిల్ చేస్తున్న దర్శకులు ఎవరూ ఇతర హీరోల మీద మాట లేదా ట్వీట్ జారరు. దాని వల్ల పరిణామాలు తెలిసి ఉంటాయి కాబట్టి. కానీ కేవలం తొమ్మిది రోజుల రిలీజ్ ఒత్తిడి పెట్టుకున్న హరీష్ శంకర్ ట్వీట్ ని పూర్తిగా చూసుకోకుండా ఉత్సాహంతో ఇచ్చిన సమాధానం వ్యవహారాన్ని చాలా దూరం తీసుకెళ్లింది. వివరణ సందేశంలో అదే చెప్పారు. వారణాసి గురించి, గతంలో పోకిరి గురించి తాను గొప్పగా చెప్పినవి అందులో ఉదహరించారు. మొత్తానికి రాత్రి రచ్చ చేస్తున్న ఇష్యూ ఫైనల్ గా క్షమాపణ దగ్గర ఆగింది. గతంలో ఇదే తరహాలో ఒక అప్ కమింగ్ డైరెక్టర్ చిరంజీవిని ఉద్దేశించినట్టుగా ఉన్న పాత ట్వీట్ ఒకటి బయటికి తీస్తే దాన్ని ట్రోలింగ్ కోసం వాడుకున్న బ్యాచ్ పెద్దదే ఉంది. ఇలాంటివి పెద్దవి అయ్యేదాకా ఆగకూడదు. అందుకే హరీష్ శంకర్ వెంటనే డ్యామేజ్ కంట్రోల్ లోకి దిగిపోయారు. మార్చి 19 విడుదల కాబోతున్న ఉస్తాద్ భగత్ సింగ్ కు చివరి దశ పనులు ఆఘమేఘాల మీద జరుగుతున్నాయి. సెన్సార్ అయిపోయింది కాబట్టి టెన్షన్ లేదు.



# బిజినెస్ న్యూస్



## వడ్డీ రేట్ల తగ్గింపు ఆశలపై నీళ్లు!



మిడిల్‌ఈస్ట్ ప్రాంతంలో నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఇరాన్ యుద్ధ వాతావరణం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తోంది. ఇంధన ధరలు ఆకాశాన్ని తాకడంతో ద్రవ్యోల్బణం మళ్లీ కోరలు చాస్తోంది. దీనివల్ల ఇన్నాళ్లూ వడ్డీ రేట్ల తగ్గింపు కోసం వేచి చూసిన సామాన్యులకు, పెట్టుబడిదారులకు కేంద్ర బ్యాంకులు షాక్ ఇచ్చేలా కనిపిస్తుంది. తాజా పరిణామాల నేపథ్యంలో కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గించడం పక్కన పెట్టి ఈ ఏడాది చివరి నాటికి మరింత పెంచే అవకాశం ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఫైనాన్షియల్ టైమ్స్ నివేదిక ప్రకారం, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ ఈ ఏడాది ఒకటి లేదా రెండుసార్లు వడ్డీ రేట్లను పెంచవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో రేట్ల తగ్గింపు ఉంటుందని భావించినప్పటికీ చమురు, గ్యాస్ ధరల పెరుగుదల వల్ల ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు పెరగడం దీనికి ప్రధాన కారణం. అదేవిధంగా, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ కూడా రేట్ల పెంపు దిశగా అడుగులు వేస్తోంది. గతంలో రేట్ల కోత ఉంటుందని ఊహించిన మార్కెట్ వర్గాలకు ఇది పెద్ద మలుపు. 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైనప్పుడు ద్రవ్యోల్బణంపై కేంద్ర బ్యాంకులు ఆలస్యంగా స్పందించాయనే విమర్శలు ఉన్నాయి. సాధారణంగా ఇంధన ధరల పెరుగుదల తాత్కాలికమని, అధిక ధరల వల్ల డిమాండ్ తగ్గి ధరలు అదుపులోకి వస్తాయని బ్యాంకర్లు భావిస్తారు. అయితే, గత అనుభవాల దృష్ట్యా ఈసారి ఆలస్యం చేయకుండా కఠిన నిర్ణయాలు తీసుకోవాలని సెంట్రల్ బ్యాంకులు భావిస్తున్నాయి

## చికెన్, పిజ్జా, బర్గర్.. కంపెనీలకు కష్టాలు



దేశీయ క్విక్ సర్వీస్ రెస్టారెంట్ విభాగంపై గ్యాస్ సెగ ముసురుతోంది. వాణిజ్య ఎల్‌పీజీ సరఫరాలో ఏర్పడిన అంతరాయం, పెరుగుతున్న ధరల నేపథ్యంలో బుధవారం స్టాక్ మార్కెట్‌లో ప్రధాన క్యూఎస్ఆర్ కంపెనీల షేర్లు మిశ్రమంగా ట్రేడ్ అవుతున్నాయి. సరఫరా గొలుసులో తలెత్తిన సమస్యలు మరో రెండు వారాలకు పైగా కొనసాగితే కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉందన్న విశ్లేషణలు ఇన్వెస్టర్లను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ జేఎం ఫైనాన్షియల్ తాజా నివేదికలో క్యూఎస్ఆర్ విభాగం ఎదుర్కొంటున్న సవాళ్లను విశ్లేషించింది. ప్రధాన క్యూఎస్ఆర్ చైన్‌లో దాదాపు 60-65 శాతం వంట ప్రక్రియ పూర్తిగా ఎల్‌పీజీపైనే ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం ఈ సంస్థలు కేవలం ఒకటి నుంచి రెండు వారాలకు సరిపడా గ్యాస్ నిల్వలను మాత్రమే కలిగి ఉన్నాయి. సరఫరా లోటు కారణంగా మార్చి నెలలోనే వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధర 8 శాతం మేర పెరిగింది. ఇది నేరుగా రెస్టారెంట్ల నిర్వహణ వ్యయాన్ని పెంచుతోంది. ఒకవేళ సరఫరా నిలిచిపోయి, రెస్టారెంట్లు ఐదు రోజుల పాటు మూతపడితే ఆర్థికంగా భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉందని నివేదిక హెచ్చరించింది. త్రైమాసిక ప్రాతిపదికన ప్రతి స్టోర్ ఆదాయం 6 శాతం తగ్గే అవకాశం ఉంది. రెస్టారెంట్ స్థాయి ఎబిటా మార్జిన్లు సాధారణం కంటే 14-20 శాతం మేర పడిపోయే ప్రమాదం ఉంది. సాధారణంగా ప్రభుత్వం గృహ అవసరాలకు వాడే గ్యాస్ సరఫరాకు ప్రాధాన్యత ఇస్తుంది. ఈ క్రమంలో వాణిజ్య వినియోగదారులపై రేషనింగ్(ప్రాధాన్యత క్రమంలో పరిమితంగా పంపిణీ చేయడం) విధించడం రెస్టారెంట్లకు శాపంగా మారింది. పెద్ద సంస్థల కంటే చిన్న, స్వతంత్ర రెస్టారెంట్లు ఈ సంక్షోభానికి త్వరగా ప్రభావితమవుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు. హోర్ముజ్ జలసంధి వంటి కీలక షిప్పింగ్ మార్గాల్లో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు పెరగడం వల్ల ఎల్‌పీజీ దిగుమతులకు ఆటంకం కలుగుతోంది. ఈ అనిశ్చితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో రెస్టారెంట్ విభాగం ప్రత్యామ్నాయ ఇంధన వనరులు (విద్యుత్ ఆధారిత వంట పరికరాలు) లేదా సెంట్రలైజ్డ్ కిచెన్ మౌలిక సదుపాయాల వైపు మళ్లక తప్పని పరిస్థితి కనిపిస్తోంది.

## రైల్వే కేటరింగ్‌కూ ఎల్‌పీజీ సెగ.. వెండర్లకు ఐఆర్‌సీటీసీ సూచనలు



దిల్లీ: దేశవ్యాప్తంగా వంటగ్యాస్ కొరత వెంటాడుతోంది. ముఖ్యంగా కమర్షియల్ సిలిండర్ల సరఫరా తగ్గడంతో హోటళ్లు, రెస్టారంట్లు మూతపడుతున్నాయి. తాజాగా ఈ ప్రభావం రైల్వే కేటరింగ్‌నూ తాకింది. దీంతో ఇండియన్ రైల్వే కేటరింగ్, టూరిజం కార్పొరేషన్ వెండర్లకు కీలక సూచనలు చేసింది. ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని కోరింది. రైల్వేస్టేషన్లలో ఉండే ఫుడ్ ప్లాజాలు, రిఫ్రెష్‌మెంట్ రూమ్‌లు, జనాహార్ కేంద్రాలకు ఐఆర్‌సీటీసీ మార్చి 10న ఓ అడ్వైజరీ జారీ చేసింది. ఎల్‌పీజీకి తీవ్రమైన కొరత ఏర్పడిన వేళ ప్రత్యామ్నాయ వంట పద్ధతులను అనుసరించాలని అందులో పేర్కొంది. ఎల్‌పీజీకి బదులు మైక్రోవేవ్‌లు, ఇండక్షన్ స్టవ్‌లు వినియోగించాలని తెలిపింది. పాసింజర్ డిమాండ్‌కు అనుగుణంగా రెడీ టూ ఈట్ ఫుడ్ ఐటెమ్స్‌ను తగినంత అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో వంటగ్యాస్ సరఫరా తగ్గింది. కృత్రిమ కొరతను నివారించడానికి కేంద్రం సిలిండర్ బుకింగ్ వ్యవధిని పెంచింది. ముఖ్యంగా గృహ వినియోగానికి ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్రం చమురు కంపెనీలకు సూచించింది. దీంతో కమర్షియల్ సిలిండర్లకు కొరత ఏర్పడింది. ఫలితంగా పలు నగరాల్లో హోటళ్లు, రెస్టారంట్లపై ప్రభావం పడింది. పలు హాస్టళ్లు, మెస్‌లు తమ మెనూల నుంచి కొన్ని ఆహార పదార్థాలను తొలగిస్తున్నాయి. కొన్నిచోట్ల గ్యాస్ సిలిండర్లకు బదులు కట్టెల పొయ్యిలు, బొగ్గు కుంపట్లను వినియోగిస్తున్నారు.

## మార్కెట్ క్రాష్.. 1000 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్



పశ్చిమాసియాలో నెలకొన్న ఘర్షణలకు ముగింపు ఎప్పుడో తెలియని అనిశ్చితి బుధవారం మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దాంతో నేటి ట్రేడింగ్‌లో దేశీయ మార్కెట్ సూచీలు భారీ నష్టాలను చవిచూస్తున్నాయి సెన్సెక్స్ ఒకదశలో 1000 పాయింట్లు కోల్పోయింది. నిఫ్టీ 24వేల వద్ద కదలాడుతోంది. ఉదయం 11.50 గంటల సమయంలో సెన్సెక్స్ 943 పాయింట్లు క్షీణించి, 77,262 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 259 పాయింట్లు నష్టపోయి 24,002 వద్ద కదలాడుతోంది. నిఫ్టీ సూచీలో జియో ఫైనాన్షియల్, కోల్ ఇండియా, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, సన్ ఫార్మా, అదానీ ఫార్మా షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఎంఅండ్ఎం, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్టాక్స్ నష్టాల్లో ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలతో మన మదుపర్లు ఒత్తిడికి గురవుతున్నారు. దాంతో నిన్నటి లాభాలకు బ్రేక్ పడింది. మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారు. ఇక ఈ యుద్ధం త్వరలో ముగియొచ్చని ట్రంప్ చెప్పినప్పటికీ.. పశ్చిమాసియాలో దాడులు మాత్రం కొనసాగుతున్నాయి. ఈ పరిణామాలు ప్రభావం చూపించాయి. మరోవైపు విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. ముడిచమురు ధరలు మంగళవారం ఒక బ్యారెల్‌కు 10 శాతానికి పైగా తగ్గినా.. అస్థిరతలు మాత్రం ఇంకా కొనసాగుతున్నాయి. భారత్ ప్రధానంగా దిగుమతులపై ఆధారపడటమే ఇందుకు కారణం. దీంతో నేటి ట్రేడింగ్‌లో ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు.. తర్వాత ఒక శాతం మేర కుంగాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 91.89గా ఉంది

# యుద్ధం నుంచి బయటపడదాం



వాషింగ్టన్: ఇరాన్‌పై యుద్ధం నుంచి బయటపడటంపై అమెరికా మల్లగుల్లాలు పడుతోందా..? ఏదో ఒక కారణంతో దానిని త్వరగా ముగించాలని చూస్తోందా..? అమెరికాలో ప్రజల మద్దతు కోల్పోవడం, ప్రపంచ దేశాల నుంచి వస్తున్న ఒత్తిడుల నుంచి బయటపడటానికి ప్రయత్నిస్తోందా.! సోమ, మంగళవారాల్లో చోటుచేసుకున్న పరిణామాలను చూస్తే అలాగే అనిపిస్తోంది. అధ్యక్షుడు ట్రంప్.. యుద్ధాన్ని ముగించ బోతున్నామని ప్రకటించడం.. యుద్ధాన్ని ముగించాలని ఆయనకు సలహాదారులు సూచించారని వచ్చిన నివేదిక ఇదే విషయాన్ని వెల్లడిస్తున్నాయి. మరో వైపు యుద్ధం విషయంలో ట్రంప్‌నకు, ఉపాధ్య క్షుడు జేడీ వాన్స్‌కు మధ్య విభేదాలు తలె త్తాయని వచ్చిన వార్తలూ దీనికి ఊత మిస్తున్నాయి.

**అసలేం జరిగింది?** : యుద్ధం నుంచి ఎలాగోలా వైదొలగాలని సలహాదారులు ట్రంప్‌నకు సూచించారని ఓ నివేదికను ఉటంకిస్తూ వాల్‌స్ట్రీట్ జర్నల్ ఓ కథనాన్ని ప్రచురించింది. అమెరికాలో జరగ నున్న ఎన్నికల దృష్ట్యా ప్రజల మద్దతును నిలబెట్టు కునేందుకు ఇది ఎంతో అవసరమని ఆ నివేదిక సారాంశం. లేదంటే ప్రజా మద్దతు కోల్పోతామని సలహాదారులు హెచ్చరించారట. అయితే నివేదికపై సలహాదారుల పేర్లు లేవు.

ఇరాన్ అణు వ్యవస్థలను నాశనం చేయాలన్న అమెరికా లక్ష్యం నెరవేరిందని.. ఆ దేశంపై యుద్ధంలో తాము అనుకున్న వాటి కంటే ఎక్కువ లక్ష్యాలనే సాధించామని సలహాదారులు పేర్కొన్నారు. ఇప్పుడు యుద్ధం నుంచి వైదొల గినా ఎటువంటి నష్టం లేదని అభిప్రాయ పడ్డారు. ప్రపంచ దేశాలపై సుంకాలు, సుదీర్ఘ యుద్ధాలవల్ల సొంత ప్రజల నుంచే వ్యతిరేకత వచ్చే అవకాశం ఉన్నందువల్ల యుద్ధం నుంచి వైదొలగితేనే మంచిదని ట్రంప్‌నకు సూచించారు.

# ఇరాన్ సంక్షోభం, ఇంధన ధరలపై జి7 అత్యవసర సమావేశం

## – మాక్రాన్ ఆతిథ్యం



పారిస్: ఇరాన్ సంక్షోభం మరియు ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న ఇంధన ధరలపై చర్చించేందుకు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మాక్రాన్ బుధవారం జి7 దేశాల నాయకులతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని ఫ్రెంచ్ అధ్యక్ష కార్యాలయం వెల్లడించింది. ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయిల్ యుద్ధ పరిస్థితుల కారణంగా చమురు ధరలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, దీనికి ఎలా స్పందించాలనే అంశంపై జి7 దేశాలు చర్చించనున్నాయి. మంగళవారం జరిగిన జి7 ఇంధన మంత్రుల సమావేశంలో వ్యూహాత్మక చమురు నిల్వలను విడుదల చేయాలా అనే అంశంపై ఏకాభిప్రాయం కుదరలేదు. అయితే పరిస్థితిని సమీక్షించి సూచనలు ఇవ్వాలని అంతర్జాతీయ ఇంధన సంస్థను కోరినట్లు సమాచారం. సోమవారం అంతర్జాతీయ బెంచ్ మార్క్ చమురు ధరలు దాదాపు నాలుగు సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరాయి. అయితే మధ్యప్రాచ్యంలోని యుద్ధ పరిస్థితులు త్వరలో ముగిసే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించిన తర్వాత మంగళవారం ధరలు సుమారు 11 శాతం తగ్గాయి. ఇదిలా ఉండగా, ప్రపంచ ఇంధన సరఫరాకు కీలకమైన హోర్ముజ్ జల సంధి గుండా చమురు రవాణా నిరంతరంగా కొనసాగేందుకు అమెరికా అధికారులు పలు చర్యలను పరిశీలిస్తున్నారు. వాణిజ్య నౌకలకు నౌకాదళ రక్షణ కల్పించడం, ట్యాంకర్లకు యుద్ధ ప్రమాద బీమా మద్దతు ఇవ్వడం వంటి చర్యలు ఇందులో భాగంగా ఉండవచ్చని సమాచారం.

జి7 సమూహంలో అమెరికా, కెనడా, జపాన్, ఇటలీ, బ్రిటన్, జర్మనీ మరియు ఫ్రాన్స్ దేశాలు సభ్యులుగా ఉన్నాయి. ప్రస్తుతం ఈ సమూహానికి ఫ్రాన్స్ అధ్యక్ష పదవిని నిర్వహిస్తోంది.

# ఆస్కార్ వేడుకకు రంగం సిద్ధం

## 15న సాయంత్రం ప్రత్యక్ష ప్రసారం




లాస్ ఏంజిల్స్ : ప్రపంచ సినీ ప్రియు లంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే అతి పెద్ద వేడుక 'ఆస్కార్స్ 2026' 98వ అకాడమీ అవార్డ్స్ కు సర్వం సిద్ధమైంది. 2025లో విడుదలైన ఉత్తమ చిత్రాలు, నటీనటులు, సాంకేతిక నిపుణులకు పురస్కారాలు అందించేందుకు లాస్ ఏంజెల్స్ లోని డాల్బీ థియేటర్ సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. అగ్రశ్రేణి హాలీవుడ్ తారలు, ప్రతిభావంతులైన దర్శకులు, నిర్మాతలు ఒకే వేదికపై సందడి చేయనున్నారు. ఈ ఏడాది ఆస్కార్ వేదికపై భారతీయ నటి ప్రియాంక చోప్రా కూడా ప్రెజెంటర్‌గా వ్యవహరించనున్నారు. రాబర్ట్ డౌనీ జూనియర్, అన్నే హాత్‌వే, గ్వినేత్ పాల్‌ట్రో, పాల్ మెస్కల్ వంటి ప్రముఖ స్టార్స్‌తో కలసి ఆమె వేదికపై అవార్డులను ప్రదానం చేయనున్నారు. 98వ అకాడమీ అవార్డ్స్ ఈనెల 15న ఆదివారం అమెరికా కాలమానం ప్రకారం సాయంత్రం 7 గంటలకు లాస్ ఏంజెల్స్‌లోని ప్రఖ్యాత డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరగనున్నాయి. కాల వ్యత్యాసం కారణంగా భారతదేశంలో ఈ వేడుకలను మార్చి 16 సోమవారం వేకువ ఝామున 4:30 గంటల నుంచి వీక్షించవచ్చు. తారల తళుకులతో రెడ్ కార్పెట్ ఈవెంట్ ప్రారంభమవుతుంది. ఆ తర్వాత అవార్డుల ప్రదానోత్సవం మొదలవుతుంది. ప్రముఖ హాస్యనటుడు, టెలివిజన్ వ్యాఖ్యాత కోనన్ ఓబ్రియన్ వరుసగా రెండో ఏడాది కూడా ఈ వేడుకలకు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. భారతీయ ప్రేక్షకులు ఆస్కార్స్ వేడుకలను డిజిటల్, టెలివిజన్ ప్లాట్‌ఫామ్‌లలో వీక్షించవచ్చు. స్టార్ మూవీస్‌లో ఉదయం 4:30 గంటల నుంచి ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. ఉదయం చూడలేని వారి కోసం అదే రోజు రాత్రి ఈ వేడుకను పునః ప్రసారం చేయనున్నారు. అలాగే జియో హాట్‌స్టార్ యాప్‌లోనూ ప్రత్యక్ష ప్రసారం అవుతుంది.

### పోస్టల్ బస్సు మంటల్లో చిక్కుకుని ఆరుగురు మృతి

స్విట్జర్లాండ్: పశ్చిమ స్విట్జర్లాండ్‌లోని ఒక చిన్న పట్టణంలో మంగళవారం ఒక పోస్టల్ బస్సులో జరిగిన అగ్నిప్రమాదంలో ఆరుగురు మరణించారు. దీనిపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఫ్రిబోర్గ్ నగర పోలీసులు మాట్లాడుతూ, ఫ్రిబోర్గ్ ఖండంలోని కెర్జర్స్ పట్టణంలోని ఒక రహదారిపై బస్సు మంటల్లో చిక్కుకుందని తెలిపారు. "ఘటనా స్థలానికి చేరుకున్న తర్వాత, వాహనం పూర్తిగా మంటల్లో చిక్కుకున్నట్లు రెస్క్యూ బృందాలు గుర్తించాయి" అని ప్రాంతీయ ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించగా, మరో ఇద్దరు అక్కడికక్కడే చికిత్స పొందారు. ఖచ్చితమైన సంఖ్య నిర్ధారించబడనప్పటికీ అనేక మంది ఇంకా చనిపోయినట్లు అధికారులు తెలిపారు. దర్యాప్తు జరుగుతోంది.

# టైటానిక్ పోజ్‌లో ట్రంప్ -ఎప్‌స్టీన్ శిల్పం!

## – వాషింగ్టన్ నేషనల్ మాల్‌లో వినూత్న నిరసన



వాషింగ్టన్: అమెరికా రాజకీయాల్లో వివాదాలకు కేంద్రంగా నిలిచిన నాయకులపై వ్యంగ్యంగా రూపొందించిన శిల్పం వాషింగ్టన్ నేషనల్ లో చర్చనీయాంశమైంది. అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరియు లైంగిక వేధింపుల కేసులో దోషిగా నిర్ధారించబడి జైలులో మరణించిన వ్యాపారవేత్త జెఫ్రీ ఎప్‌స్టీన్ ను కలిపి రూపొందించిన ఈ నిరసన శిల్పం ప్రస్తుతం వాషింగ్టన్ డిసిలో పెద్ద చర్చకు దారితీసింది. టైటానిక్ చిత్రంలో జాక్–రోజ్ పాత్రలను గుర్తు చేసే భంగిమలో ఈ శిల్పాన్ని రూపొందించారు. 'సీక్రెట్ హ్యాండ్‌షేక్' అనే కళాకారుల బృందం ఈ శిల్పాన్ని తయారు చేసినట్లు తెలిపింది. అధికార వర్గాల్లోని అనైతిక సంబంధాలు, రాజకీయ వ్యవస్థలోని విరుద్ధతలను వ్యంగ్యంగా చూపించడమే తమ ఉద్దేశమని వారు పేర్కొన్నారు. ఇటీవల ఎప్‌స్టీన్‌కు సంబంధించిన పత్రాలను విడుదల చేస్తామని ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో అమెరికా న్యాయ శాఖ కొన్ని ఫైళ్లను బహిర్గతం చేసింది. అందులో కొన్ని సంచలన ఆరోపణలు ఉన్నాయని అమెరికా మీడియా పేర్కొంది. 1980లలో ఎప్‌స్టీన్ ద్వారా ట్రంప్‌ను కలిసిన ఒక మహిళ, తనపై వేధింపులకు ప్రయత్నిం చారని ఆరోపించినట్లు సమాచారం. అయితే ఈ ఆరోపణలను వైట్ హౌస్ ప్రతినిధి కరోలిన్ లీవిట్ ఖండిస్తూ, అవి నిరాధారమైనవని, రాజకీయ ప్రేరణతో వచ్చినవని పేర్కొన్నారు.

ఇక ఈ పత్రాల విడుదలలో ఆలస్యంపై అమెరికా కాంగ్రెస్‌లోని ఒక కమిటీ అటార్నీ జనరల్ పామ్ బోండి పాత్రపై విచారణ ప్రారంభించినట్లు సమాచారం. ట్రంప్ ఎప్‌స్టీన్‌తో సంబంధాలున్నాయన్న ఆరోపణలను తిరస్కరించినప్పటికీ, ఈ శిల్పం లేవనెత్తిన ప్రశ్నలు వాషింగ్టన్ రాజకీయాల్లో మరోసారి చర్చకు దారి తీస్తున్నాయి.

# 19 ఏళ్ల పైలట్ సాహసం..

## రద్దీ రోడ్డుపై విమానం అత్యవసర ల్యాండింగ్




సమస్య తలెత్తడంతో అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో పైలట్ సాహసం చేసి రద్దీగా ఉన్న రోడ్డుపై విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేశాడు. ఈ క్రమంలో అందులో ఉన్నవారికి గానీ.. రోడ్డుపై వెళ్తున్న వారికి గాని ఎలాంటి గాయాలు కాలేదు. దీంతో పెద్ద ప్రమాదం తప్పినట్లయ్యింది. 2025లో పైలట్ లైసెన్స్ పొందిన బ్రే.. ఇప్పుడు ఫ్లైట్ ఇన్‌స్ట్రక్టర్‌గా పనిచేస్తున్నాడు. తొలుత ఏ1ఏ రోడ్డులో విమానాన్ని ల్యాండ్ చేయాలని భావించానని నికో బ్రే పేర్కొన్నాడు. కానీ ఆ మార్గం ఇరుకుగా ఉండటంతో ల్యాండింగ్‌కు ఇండియన్ టౌన్ రోడ్‌ను ఎంచుకున్నట్లు తెలిపారు. ఆ సమయంలో ఓ ట్రక్ డ్రైవర్ ట్రాఫిక్‌ను క్లియర్ చేసి సాయం చేసినట్లు వెల్లడిం చాడు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతుండగా..

పైలట్ సాహసాన్ని ప్రశంసిస్తూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

# హర్ముజ్ జలసంధి వద్ద తీవ్ర ఉద్రిక్తతలు

## ఇరాన్‌కు చెందిన 16 మైన్‌లేయర్స్, పలు నౌకలు ధ్వంసం



టెహ్రాన్ : చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మ్యాజ్ జలసంధి సమీపంలో భీకర దాడులు జరిగాయి. ఈ జలసంధి సమీపంలో ఇరాన్ మోహరించిన మైన్ లేయర్స్, నౌకలు లక్ష్యంగా అమెరికా దళాలు విరుచుకుపడ్డాయి. దీంతో అవి ధ్వంసమయ్యాయి. తాము జరిపిన దాడుల్లో ఇరాన్ కు చెందిన 16 మైన్‌లేయర్స్‌తో పాటు పలు నౌకలు ధ్వంసం అయ్యాయని యూఎస్ సెంట్రల్ కమాండ్ పేర్కొంది. ఈ దాడికి సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పోస్టు చేసింది. జలసంధిలో పేలుడు సృష్టించడానికి ఇరాన్ సన్నాహాలు చేస్తున్నట్లు అమెరికా నిఘా వర్గాలకు సమాచారం అందిందని ఆ దేశ మీడియా పేర్కొంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు చేశారు. జలసంధి సమీపంలో ఇరాన్ ఎక్కడైనా మైన్స్‌ను అమర్చినట్లయితే.. వాటిని తక్షణమే తొలగించాలని ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. లేదంటే పర్యవసానాలు చాలా తీవ్రంగా.. మునుపెన్నడూ చూడని స్థాయిలో ఉంటాయని హెచ్చరించారు. ఇరాన్ స్వయంగా వాటిని తీసేస్తే.. అది మంచి పరిణామం అన్నారు. లేదంటే కరేబియన్ సముద్రంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా నౌకలను ధ్వంసం చేసేందుకు ఉపయో గించిన క్షిపణులను వాడి జలసంధిలోని మైన్‌లేయర్స్ పడవలను లక్ష్యంగా చేసుకుంటామన్నారు. ట్రంప్ హెచ్చరికల తర్వాత ఇరాన్ మైన్‌లేయర్స్‌ను ధ్వంసం చేసినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వేళ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మ్యాజ్ జలసంధి సమీపంలో భీకర దాడులు జరిగాయి. ఈ జలసంధి సమీపంలో ఇరాన్ మోహరించిన మైన్ లేయర్స్, నౌకలు లక్ష్యంగా అమెరికా దళాలు విరుచుకుపడడంతో అవి ధ్వంస మయ్యాయి. తాము చేపట్టిన దాడుల్లో ఇరాన్‌కు చెందిన 16 మైన్‌లేయర్స్‌తో పాటు పలు నౌకలు ధ్వంసం అయ్యాయని యూఎస్ సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. ఈ క్రమంలనే దాడికి సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పోస్టు చేసింది. ఇరాన్‌తో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో రష్యా చమురును కొనుగోలు చేసేందుకు భారత్‌కు ఇచ్చిన అనుమతి వల్ల పుతిన్ సర్కార్‌కు పెద్దగా ఆర్థిక ప్రయోజనం ఉండదని శ్వేతసౌధం ప్రకటించింది.

# అమెరికాలో రిలయన్స్ ఆయిల్ రిఫైనరీ

- 300 బిలియన్ డాలర్లతో భారీ ప్రాజెక్ట్
- రిలయన్స్‌తో అమెరికా ప్రభుత్వం ఒప్పందం
- సోషల్ మీడియా ట్రూత్‌లో వెల్లడించిన ట్రంప్



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 300 బిలియన్ డాలర్ల చమురు శుద్ధి కర్మాగార ప్రాజెక్టును టెక్సాస్‌లో ప్రకటించారు. ఈ ప్రాజెక్టులో భారతదేశ రిలయన్స్ ఇండస్ట్రీ భాగస్వామి క ఆవడం విశేషం. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఈ ప్రాజెక్టును అమెరికా చరిత్రలో అతిపెద్ద ఒప్పందం గా పేర్కొన్నారు. ఇది అమెరికన్ కార్మికులు, ఇంధన వృద్ధి, దక్షిణ టెక్సాస్ ప్రజలకు భారీ విజయం అని అభివర్ణించారు. ట్రంప్ ప్రకటన ప్రకారం.. ఈ ప్రాజెక్టు దేశీయ ఇంధన ఉత్పత్తిని బలోపేతం చేయడానికి, పారిశ్రామిక పెట్టుబడులను విస్తరించడానికి ఓ ముఖ్యమైన దశగా ఉంటుంది. బ్రౌన్స్‌విల్లే నౌకాశ్రయంలో ఉనికిలో ఉండే అమెరికా ఫస్ట్ రిఫైనింగ్ సంస్థ దీనిని అభివృద్ధి చేస్తుంది. ట్రంప్ ఈ ప్రాజెక్టును ఆర్థిక, వ్యూహాత్మక మైలురాయిగా పేర్కొన్నారు. అయితే, పెట్టుబడి నిర్మాణం, ఖర్చులు లేదా ఆర్థిక వివరాలపై ప్రకటనలో స్పష్టత ఇవ్వలేదు. గత 50 ఏళ్లలో అమెరికా గడ్డపై నిర్మించతలపెట్టిన మొట్టమొదటి రిఫైనరీ ఇదే కావడం విశేషం. ఈ మెగా ప్రాజెక్టులో భారతీయ దిగ్గజ సంస్థ 'రిలయన్స్' కీలక భాగస్వామిగా చేరడం అంతర్జాతీయ వాణిజ్య వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. సుమారు 300 బిలియన్ల డాలర్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా అమెరికా–భారత్ మధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి. ప్రపంచంలోనే అత్యంత పరిశుభ్రమైన మరియు అత్యాధునికమైన రిఫైరీగా దీనిని తీర్చిదిద్దనున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ డీల్ కుదుర్చుకున్నందుకు రిలయన్స్ యాజమాన్యానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ భాగస్వామ్యం ఇరు దేశాలకు గెలుపు లాంటిదని అభివర్ణించారు. ఈ భారీ ప్రాజెక్టు కేవలం ఇంధన ఉత్పత్తికే పరిమితం కాకుండా, అమెరికా ఇంధన భద్రతను గణనీయంగా పెంచనుంది. దీని ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, టెక్సాస్ ప్రాంత ఆర్థిక పురోగతికి ఇది కీలకం కానుంది. పర్యావరణహితంగా ఉండేలా గ్రీన్ టెక్నాలజీని ఉపయోగించి ఇంధనాన్ని శుద్ధి చేయడం దీని ప్రత్యేకత. గతంలో పెట్రోలియం రంగంలో రిలయన్స్‌కు ఉన్న అపారమైన అనుభవం, ముఖ్యంగా జామ్‌నగర్ వంటి అతిపెద్ద రిఫైనరీల నిర్వహణ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకునే ట్రంప్ యంత్రాంగం ఈ డీల్‌కు మొగ్గు చూపినట్లు కనిపిస్తోంది. ఈ ఒప్పందం వల్ల అమెరికా చమురు దిగుమతుల పై ఆధారపడటం తగ్గి, అంతర్జాతీయ మార్కెట్లో తన పట్టును మరింత బిగించే అవకాశం ఉంది. ఇది అమెరికాలో ఇంధన ఉత్పత్తిని పెంచి, బిలియన్ డాలర్ల ఆర్థిక ప్రభావాన్ని తీసుకువస్తుంది. ప్రపంచంలోనే అత్యంత శుభ్రమైన శుద్ధి కర్మాగారంగా ఇది నిలుస్తుంది' అని ట్రంప్ పోస్టులో పేర్కొన్నారు. ఇప్పటికే 2024లో డల్లాస్ ప్రాంతానికి చెందిన స్టార్టప్ సంస్థ ఎలిమెంట్ ఫ్యూయల్స్ హోల్డింగ్స్ బ్రౌన్స్‌విల్లేలో దాదాపు 50 సంవత్సరాల తర్వాత పూర్తిగా కొత్త అమెరికన్ చమురు శుద్ధి కర్మాగారం నిర్మించేందుకు ప్రణాళికను తిరిగి ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే అమెరికా ఇంధన రంగంలో పెద్ద మార్పులు తీసుకురావడంతో పాటు భారత్–అమెరికా ఇంధన భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# నావికుల మృతదేహాలను ఇరాన్ ఎంబసీకి అప్పగించండి



కొలంబో : 'ఐరిస్ దెనా'పై అమెరికా దాడిలో మరణించిన 84మంది నావికుల మృతదేహాలను ఇరాన్ (ఎంబసీ) దౌత్య కార్యాలయానికి అప్పగించాల్సిందిగా శ్రీలంక కోర్టు బుధవారం ఆదేశించింది. దక్షిణ ఓడరేవు నగరమైన గాలెలోని గాలె హార్బర్ పోలీసుల అభ్యర్థన మేరకు బుధవారం కోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపింది. మృతదేహాలు ప్రస్తుతం గాలెలోని నేషనల్ ఆస్పత్రిలోని మార్చురీలో ఉన్నాయి. రెండవ ఇరాన్ నౌకకు ఇంజిన్ సమస్యలు ఎదురవడంతో .. అందులోని 208 సిబ్బందికి శ్రీలంక 30 రోజుల ప్రవేశ వీసాలను మంజూరు చేసిందని ఉప రక్షణ మంత్రి అరుణ జయశేఖర మీడియాకు తెలిపారు. ప్రస్తుతం ఆ నౌక శ్రీలంక ఆధీనంలో ఉందని అన్నారు. సిబ్బంది, ఇతర అంశాలపై కొలంబోలోని ఇరాన్ దౌత్య కార్యాలయంతో శ్రీలంక విదేశాంగ శాఖ నిరంతరం సంప్రదిస్తోందని ఆయన పేర్కొన్నారు. రాబోయే కొన్ని రోజుల్లో ఇరాన్ నుండి స్పందన వచ్చే అవకాశం ఉందని తాము ఆశిస్తున్నామని అన్నారు. భారతదేశం నిర్వహించిన నావికా విన్యాసాల్లో పాల్గొని తిరిగి వెళ్తున్న ఇరాన్ నౌక ఐరిస్ దెనాపై అమెరికా దాడి చేసిన సంగతి తెలిసిందే.

# 96వ వార్డులో సుమారు రూ. 6.45 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నగర మేయర్ శ్రీకారం





**విశాఖపట్నం మార్చి 11 (నేటి మనదేశమ్) :** విశాఖ నగర అభివృద్ధి ప్రాధాన్యతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన పెందుర్తి జోన్ 96 వ వార్డు పరిధిలోని సుమారు రూ.491.27 లక్షలతో పబ్లిక్ వర్క్స్, సుమారు రూ.153.37 లక్షలతో తాగునీటి పైప్లైన్లు మార్పు పనులకు పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబుతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విశాఖ నగర అభివృద్ధికి, సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. పెందుర్తి పరిధిలో ఇప్పటికే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందని, నేడు సుమారు రూ.644.64 లక్షల వ్యయంతో శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ వద్ద రిటర్నింగ్ వాల్ నిర్మాణం కు శంకుస్థాపన, జన చైతన్య లేఔట్ వద్ద తారు, సీసీ రోడ్డు ప్రారంభోత్సవం, దొగ్గవానిపాలెం ఓల్డ్ విలేజిలో సిసి రోడ్డు, కాలువలు ప్రారంభోత్సవం , పెందుర్తి బ్రిడ్జి నుండి గొర్లి వారి కల్లాల వరకు తారు రోడ్డు ప్రారం భోత్సవం, దొగ్గవాని పాలెం కాలనీ లో సిసి రోడ్లు, కాలువలు ప్రారం భోత్సవాలు, ప్రసాద్ నగర్ లో పార్క్ నిర్మాణం, దొగ్గవానిపాలెం లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం శంకుస్థాపన, గొర్లివారికాలనీ ప్రాంతాలలో పైప్ లైన్ పనులు, హారిజాంటల్ డైరెక్షనల్ డ్రిల్లింగ్ పద్ధతిలో ప్రతిపాదిత 450 వీవీ వ్యాసం గల మీా కేసింగ్ పైపు, 250 వీవీ వ్యాసం గల క్యారియర్ పైపు ఏర్పాటు , పెందుర్తి జంక్షన్ నుండి రైల్వే గేట్ ప్రాంతం వరకు 250 వీవీ వ్యాసం గల ఎణూజు పైప్‌లైన్‌ను ఏర్పాటు చేయుట, గోర్లివాని కాలనీలోని జన చైతన్య లేఅవుట్ నుండి ఏకలవ్య కాలనీ వరకు పైప్‌లైన్లను ప్రారంభోత్సవం పెందుర్తి శాసన సభ్యులతో కలిసి చేసా మన్నారు.. అనంతరం పెందుర్తి శాసన సభ్యులు మాట్లా డుతూ విశాఖ నగర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, పెందుర్తి నియోజకవర్గం లోని అన్ని వార్డులను సమ దృష్టితో నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరుగు తుందన్నారు. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందిం చడంలో కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. పెందుర్తి పరిధిలోని 96 వ వార్డులో సుమారు 6.45 కోట్ల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారం భోత్సవాలు చేసామని, శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన కాంట్రాక్టర్లు నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి జోనల్ కమిషనర్ హెచ్. శంకర్రావు, జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీరు దిలీప్, సంతోష్ కుమారి, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు వీరయ్య, కార్యనిర్వహక ఇంజ నీరులు రాజశేఖర్, శివ లతోపాటు వేగి దివాకర్, వేగి పర మేశ్వరరావు, పి. రాజేంద్రప్రసాద్, కిల్లి రమేష్, సేనాపతి శేఖర్, పీలా జితేంద్ర, ఆళ్ల రమేష్, నాయుడు, శరగడం బుజ్జి, జీవీఎంసీ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ బాల్యం చిన్నారులకు పోషకాహార చెక్కీలు అందజేత

## - జీవీఎంసీ బాల్యం ప్రాజెక్టు ఆఫీసర్ హెచ్.శంకర్రావు





**విశాఖపట్నం మార్చి 11 (నేటి మనదేశమ్) :** జీవీఎంసీ పరిధిలోని 30 బాల్యం కేంద్రాలలో 800 వందల మంది విద్యనభ్యసిస్తున్న చిన్నారుల ఆరోగ్య అభివృద్ధి లక్ష్యంగా పిల్లలకు అధిక శక్తినిచ్చే పోషకాహార వేరుశెనగ చెక్కిలను దాత తిరుమలరాజు సంపత్ విజ్ఞేశ్ వర్మ అందించారని జీవీఎంసీ బాల్యం ప్రాజెక్ట్ ఆఫీసర్ హెచ్. శంకర్రావు బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జీవీఎంసీ పరిధిలో 30 కేంద్రాలలోని 800 మంది పేద, అర్హత ఉన్న బాల్యం విద్యార్థినీ విద్యార్థులకు మంచి పోషక విలువలు కలిగిన మల్టీ గ్రెయిన్ హోమ్ మేడ్ వేరుశెనగ చెక్కిలను దాత తిరుమల రాజు సంపత్ విజ్ఞేశ్ వర్మ ఆరిలోవ ఆపరేషన్ కాలనీలో నిర్వహించబడుతున్న బాల్యం విద్యా కేంద్రంలో అందించారని ఈ సందర్భంగా వారికి బాల్యం ప్రాజెక్ట్ ఆఫీసర్ కృతజ్ఞతలు తెలిపారు. బాల్యం చిన్నారులకు అందించిన వేరుశెనగ చెక్కిలలో విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్ లతోపాటు ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలు యాంటీ-ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండటం వలన పిల్లలలో శారీరక బలం, మేధస్సు అభివృద్ధికి ఎంతో దోహదపడు తుందన్నారు. ఇదే స్పూర్తితో మరింతమంది దాతలు ముందుకు రావాలని, అలాగే జీవీఎంసీ బాల్యం ప్రాజెక్టు ద్వారా పిల్లలకు విద్యతో పాటు ఆరోగ్యం, పోషణ, సంరక్షణ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాల్యం ప్రాజెక్టు కో - ఆర్డినేటర్ మోహన్ కుమార్ ఆవుపాటి, సూపర్వైజర్, బాల్యం సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 17న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేసిన టీటీడి



**తిరుమల, మార్చి11 (నేటి మనదేశమ్) :** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో 19న ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని 17వ తేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది ఉత్సవాలకు ముందు మంగళవారం కోయిల ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆపవాయితీగా వస్తోంది. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా 17న వీఐపీ బ్రేక్ దర్శనాలు, అష్టదళ పాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది. 16వ తేది ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. అదేవిధంగా మార్చి 19న ఉగాది ఆస్థానం సందర్భంగా ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా విఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయడమైనది. ఈ కారణంగా 18వ తేది విఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరని టిటిడి తెలిపింది.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# మహిళా హక్కులు, న్యాయం, కార్యాచరణ అనే అంశంపై ఉపన్యాసాలు




**భీమునిపట్నం, మార్చి 11 నేటి మనదేశమ్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాల సందర్భంగా భీమిలి ఎస్.వి.ఎల్.ఎన్.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా. పి. సురేఖ అధ్యక్షతన ఉమెన్ ఎంపవర్ మెంట్ సెల్ ఆధ్వర్యంలో 20 రోజులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్య క్రమంలో "మహిళలు, బాలికల కోసం మహిళా హక్కులు -న్యాయం- కార్యాచరణ" అనే అంశంపై ఉపన్యాసాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సఖీ వన్ స్టాప్ సెంటర్ (కేంద్ర పరిపాలన కార్యాలయం) నుండి జి. శరణ్య, మహిళా అభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ అధికారి ఎం. శ్రీదేవి, భీమునిపట్నం పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. ఎన్. గౌరి, మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రొటెక్షన్ ఆఫీసర్ డి.చంద్ర శేఖర్ ముఖ్య అతిథులుగా పాల్గొని మహిళా హక్కుల పరిరక్షణ, లింగ సమా నత్వం ప్రోత్సాహం, మహిళలు, బాలికల సాధికారత అవ సరాన్నివివరించారు. డా.పి. సురేఖ విద్యార్థినీ విద్యా ర్థులు ఏ విధంగా ఉండాలో వారి భవిష్యత్తు ఏ విధంగా రూపొందించు కోవాలనే విష యాలపై వివ రించారు. జి. శరణ్య సఖీ వన్ స్టాప్ సెంటర్ గురించి, మహిళల కోసం వాటి పనితీరును వివరిం చారు. ఎం. శ్రీదేవి మహిళల హక్కు లను గురించి వివరించారు. డి. చంద్రశేఖర్ మహిళా రక్షణ కోసం ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమా లను, ప్రభుత్వ పథకాలను వివరించారు. ఎస్.ఐ ఎన్ గౌరీ మహిళా చట్టాలను వివరిస్తూ విద్యార్థులు తమ జాగ్రత్తలో ఉంటూ చదువు కొని ఉన్నత స్థానాలను అధిరోహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వుమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ సమన్వయకర్త డా. డి. ప్రవీణ, డా. బి. ప్రసాద రావు, పి. గౌరి శంకర్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.

# అమరావతిలో భారీ అగ్నిప్రమాదం

**- ఎల్ అండ్ టి స్టాక్ పాయింట్‌లో పైపులు దగ్ధం**

**- సకాలంలో మంటలను ఆర్పిన ఫైర్ సిబ్బంది**

**అమరావతి, మార్చి11 (నేటి మనదేశమ్) :** రాజధాని ప్రాంతంలో అగ్నిప్రమాదం కలకలం రేపింది. వెలగపూడి ఎన్ 9 జంక్షన్ వద్ద ఉన్న ఎల్ అండ్ టి స్టాక్ పాయింట్‌లో బుధవారం మంటలు చెలరేగాయి. అక్కడ నిల్వ ఉంచిన భారీ పైపులు ఒక్కసారిగా మంటలకు ఆహుతయ్యాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో ఆ ప్రాంతం మొత్తం పొగతో కమ్ముకుంది. పెద్ద ఎత్తున పొగలు ఎగసిపడటం గమనించిన స్థానికులు వెంటనే అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. భారీ మంటలు ఎగసిపడటంతో అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా చర్యలు చేపట్టారు. ႁ÷ర్ ఇంజిన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. పైపులు, ఇతర సామగ్రి ఉండటంతో మంటలు అదుపు చేయడం కొంత కష్టంగా మారినట్లు అధికారులు చెబుతున్నారు. మరోవైపు అగ్నిప్రమాదం కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం. అయితే భారీగా నిల్వ ఉంచిన పైపులు కాలిపోవడంతో ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు. మంటలు ఎలా చెలరేగాయన్నదానిపై అధికారులు విచారణ ప్రారంభించారు. షార్ట్ సర్క్యూట్ కారణమా లేక ఇతర కారణాల వల్లా అగ్నిప్రమాదం జరిగిందా అనే కోణంలో పరిశీలిస్తున్నారు. అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతానికి సమీపంలో వాహనాల రాకపోకలను తాత్కాలికంగా పోలీసులు నిలిపివేశారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చే వరకు అగ్నిమాపక సిబ్బంది అక్కడే మోహరించి చర్యలు కొనసాగిస్తున్నారు.

# మిషన్ హార్టి విజన్‌ను మోడల్‌గా తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్‌కు ముఖ్యమంత్రి ప్రశంసలు**

**- మిషన్ గురించి కల్లెక్టర్ల సమావేశంలో వివరించిన రాంసుందర్ రెడ్డి**






**విజయనగరం, మార్చి 11 (నేటి మనదేశమ్) :** జిల్లాలో ఉద్యాన సాగును విస్తరించేందుకు జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ప్రత్యేకంగా రూపొందించి, ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మిషన్ హార్టి విజన్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. ఈ మిషన్‌ను మిగిలిన కలెక్టర్లు కూడా ఆదర్శంగా తీసుకొని అన్నిజిల్లాల్లో అమలు చేయాలని సిఎం కోరారు. అమరావతిలో బుధవారం నుంచి ప్రారంభమైన కల్లెక్టర్ల సదస్సులో తొలి రోజున 7 జిల్లాల కల్లెక్టర్లకు జిల్లాల అభివృద్ధికి రూపొందించిన ప్రణాళికలను వివరించేందుకు అవకాశం ఇవ్వగా, జిల్లా కలెక్టర్ అందులో ఒకరు కావడం విశేషం. కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన నుండి ఉద్యాన సాగు కు జిల్లాలో అవకాశం ఎక్కువగా ఉందని, దీని ద్వారా రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుందని భావించిన కలెక్టర్ ఆ దిశగా ప్రణాళికలు రచించారు. అందులో భాగంగానే కల్లెక్టర్ల సదస్సులో మిషన్ హార్టి విజన్ గురించి పిపిటి ద్వారా కలెక్టర్ వివరించి సిఎం నుంచి ప్రశంసలు పొందారు.

**మిషన్ గురించి వివరించిన కలెక్టర్ :** ఈ ప్రత్యేక ప్రణాళిక ద్వారా జిల్లాలో ఉద్యాన సాగును పెంచడానికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తెలిపారు. హోప్ (హార్టికల్చర్ ట్రాన్స్ఫర్మేషన్ ఫర్ ప్రోస్పెరిటి అండ్ ఎంపవర్మెంట్) పేరిట రూపొందించిన ఈ ప్రణాళిక క్రింద జిల్లాలో 10 వేల ఎకరాల్లో కూరగాయలు, ఆకుకూరలు, కొబ్బరి, ఆయిల్ పామ్, డ్రాగన్ ఫ్రూట్ తదితర ఉద్యాన పంటలను, అంతర్ పంటలను సాగు చేయడం ప్రధాన లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. రబీ (2025 -26) లో 4 వేల ఎకరాలు లక్ష్యం కాగా 4,822 ఎకరాలలో పంట వేయడం జరిగిందని, ఖరీఫ్ (2026-27) లో 6 వేల ఎకరాలలో లక్ష్యంగా చేసుకొని , రెండు దశలలో మొత్తం 10 వేల ఎకరాలలో సాధించడం జరుగుతుందని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయి లో రైతుకు సహకారం అందించడం వలన రబీ లో 1,547 ఎకరాల్లో ఉన్న ఉద్యాన సాగు 4,822 ఎకరాలకు 120.55 శాతం పెరిగిందని వివరించారు.

**అమలు ఇలా :** ప్రతి గ్రామం నుండి చురుకుగా ఉండే ఒక ఛాంపియన్ ఫార్మర్ ను గుర్తించి ఇతర ఉత్సాహవంతులైన రైతులకు అవగాహన కలిగించ డానికి జిల్లాలో 950 మంది ఛాంపియన్ ఫార్మర్స్ ను గుర్తించడం జరిగిందని తెలిపారు. 2026-27 ఖరీఫ్ కు 6 వేల ఎకరాలలో ఉద్యాన సాగు పెంచడానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులను గుర్తించడం, డి.ఆర్.డి.ఏ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడం , మైక్రో ఇరిగేషన్ ద్వారా మౌలిక నీటి వనరులను సమకూర్చడం, ప్రకృతి వ్యవసాయం కోసం సి.ఎన్.ఎఫ్. శాఖను సమన్వయం చేయగా ఉద్యాన శాఖ ద్వారా సాంకేతికపరమైన అంశాలను అందించడానికి ప్రణాళిక రూపొందించడం జరిగిం దన్నారు. అలాగే డి.ఆర్.డి.ఏ. ద్వారా 24 వాయిదాల్లో తిరిగి చెల్లించే విధంగా రుణాలు మంజూరు చేసి బోరు బావులను తవ్వడం, ఇందుకోసం భూగర్భ జలాల శాఖ బోర్ వెల్ పాయింట్స్ ను గుర్తించడం, విద్యుత్ శాఖ ద్వారా విద్యుత్ సదుపాయాన్ని కల్పించడం జరుగుతుందని తెలిపారు. కేవలం ఒకే పంటకు పరిమితం కాకుండా, ఐదెకరాలను క్లస్టర్‌గా ఏర్పాటు చేసి, వివిధ రకాల పంటలను పండించడం జరుగుతుందన్నారు. అలాగే ఐదెకరాలు పైబడిన రైతులను గుర్తించి ఆయిల్ పాం లాంటి వాణిజ్య పంటలతోపాటు, అంతర్ పంటలుగా కూరగాయలు, పళ్లను సాగు చేయడానికి ప్రణాళికను రూపొందించామని తెలిపారు.

**మార్కెట్ సౌకర్యాలు :** ఏడాది పొడుగునా పండే పంటలను విక్రయించడానికి వీలుగా విజయనగరంలోని రైతుబజార్లతో బాటు విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, అలాగే విశాఖపట్నం జిల్లాల్లో నున్న రైతు బజార్లకు లింక్ చేయడం జరుగుతుందని తెలిపారు. మధ్యవర్తులను , దళారులను నియంత్రిచడానికి రిలయన్స్ ఫ్రెష్, బిగ్ బాస్కెట్, బ్లింకిట్ వంటి సంస్థలతో నేరుగా టై అప్ పెట్టుకోవడం జరుగుతుందని వివరించారు. రబీ లో విజయవంతం అయినందున మిగిలిన 6 వేల ఎకరాలలో ఖరీఫ్ లో సాధించగలమనే నమ్మకంతో జిల్లా యంత్రాంగం పని చేస్తోందని వివరించారు. రైతుల సహకారంతో, శాఖల సమన్వయంతో, మార్కెట్ లింకింగ్ వలన సుస్థిర సాగు చేసి, ఉత్తరాంధ్రలోనే హార్టికల్చర్ హబ్ గా విజయనగరాన్ని తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. జిల్లాలో 90 శాతం మంది చిన్న సన్నకార రైతులే ఉన్నారని, వారిని ఉద్యాన పంటలవైపు మళ్లించేలా చేయడం ద్వారా నిరంతరం అధిక ఆదాయాన్ని అందించడమే ఈ మిషన్ లక్ష్యమని కలెక్టర్ వివరించారు.

మిషన్‌ను మోడల్‌గా తీసుకోవాలి : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మిషన్ హార్టీ విజన్ మంచి ప్రయోగమని ముఖ్యమంత్రి అభినందించారు. జిల్లాలో భౌగోలిక సమస్యలను గుర్తించి, వాటిని అధిగమించేందుకు మంచి కసరత్తు చేశారని ప్రశంసించారు. జిల్లాలో వర్షపాతం ఎక్కువగా ఉంటుందని, భూగర్భ జలాలు కూడా సంవృద్దిగా ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. అయితే రైతులు పంటల మార్పిడికి వెనుకాడుతున్నారని, ఈ మిషన్ వల్ల రైతుల్లో అవగాహన కల్గించి, ఉద్యాన పంటలను సాగు చేసేందుకు ముందుకు రప్పించేందుకు కృషి చేయడం అభినందనీయమని అన్నారు. అభివృద్దిని వ్యవసాయానికే పరిమితం కాకుండా, పారిశ్రామిక, పర్యాటక, రియల్ ఎస్టేట్ అభివృద్ధికి కూడా కృషి చేయాలని సూచించారు. ఎన్‌టిఆర్ జలసిరి పథకాన్ని పునఃప్రారంభించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా సిఎం హామీ ఇచ్చారు.

Edited, Printed, Published and owned by K.S. Ranga Sayi and published from 8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027 (A.P.) Printed at SKYLINE PRESS, D.N`•.8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027. (A.P) Ph: 0891-2531616, Email: netimanadesamvizag16@gmail.com